



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 20 | వెల : 4 | గురువారం 02 జనవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

## 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం



**హైదరాబాద్,జనవరి1:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ పాల్గొననున్నారు.

## ప్రజలకు శుభాకాంక్షలు

# తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జనవరి1:**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్,జనవరి1:** కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ భక్తులు పోటెత్తారు.

# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

## మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు

**: మాజీ మంత్రి కేటీఆర్**



**హైదరాబాద్,జనవరి1:** చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.

## మన్మోహన్ స్మారక స్థలం ఎంపికపై కసరత్తు

# ప్రక్రియను ప్రారంభించిన కేంద్రం



**న్యూఢిల్లీ,జనవరి1:** మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించే పక్రియను కేంద్రం ప్రారంభించింది. రాజ్‌ఘాట్, రాష్ట్రీయ స్మృతి స్థల్‌తో పాటు కిసాన్ ఘాట్ సమీపంలో 1 నుంచి 1.5 ఎకరాల స్థలంలో స్మారక చిహ్నం కోసం ప్రతిపాదించినట్లు సమాచారం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించారు. ఈ రెండు స్థలాల్లో ఒక స్థలాన్ని ఎంచుకోవాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు అధికారులు సూచించినట్లు తెలుస్తోంది. కొత్త విధానం ప్రకారం, మెమోరియల్ కోసం స్థలాన్ని ట్రస్టుకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుంది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందు ట్రస్టు ఏర్పాటు కావాలి. ట్రస్టు ఏర్పాటయిన వెంటనే భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. నిర్మాణం కోసం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎంఓయూపై సంతకం చేయాలి. ÷ూగా, మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ స్మారకాలు ఉన్న రాజ్‌ఘాట్‌కి సమీపంలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మన్మోహన్ సింగ్ మరణానంతరం స్మారక చిహ్నం నిర్మాణంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా నడిచింది. స్మారక చిహ్నం కేటాయించే చోటులోనే అంత్యక్రియలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీజేపీ తిప్పికొట్టింది.

# సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వండి

## జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు



**హైదరాబాద్,జనవరి1:** సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యా యవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక పేర్కొంది.

# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

## సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా



**హైదరాబాద్,జనవరి1:** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులు ఉన్నారు..

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్,జనవరి1:**ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్ధించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మానికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా



కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయ –రు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నూతన సంవత్సర శుభాకాంక్షలు





**హన్మకొండ :** నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ గారు మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు హన్మకొండ జిల్లా సగర యువజన సంఘము అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ సగర గారు.

# నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేత



**మంథని, జనవరి-01 (న్యూస్ 9):** మంథని పట్టణ మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ లోని గౌడ వీధిలో మాచిడి రాజయ్య గౌడ్ గుడ్డి రాజన్న ఇటీవల మరణించగా నిరుపేద కుటుంబమైన కుటుంబ సభ్యులకు శ్రీ భగవద్గీత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ టీవీ సౌజన్యంతో మెడగొని రాజమౌళి గౌడ్ 25 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది. మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. వీరి కుటుంబానికి సహాయ, సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో దాసరి చంద్రమౌళి, తదితరులు ఉన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

## పార్ధివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



**మంథని, చేరాల రవీందర్ నేత, జనవరి -01( న్యూస్ 9):** మంథని మండలం మల్లారం గ్రామంలో ఇనుముల నరేష్ గుండెపోటుతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

# నూతన ఉజ్జీవంతో ముందుకు సాగాలి

## -రెవరెండ్ వల్లూరి ప్రభాకర్



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత, జనవరి -01 ( న్యూస్ 9):** కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలు చేస్తూ నూతన ఉజ్జీవముతో ముందుకు సాగాలని రెవరెండ్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే విధంగా ప్రతిరోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ రోజురోజుకు ఆత్మీయంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వాగ్దానాలను ప్రార్థనాపూర్వకంగా స్వీకరించారు. నూతన సంవత్సర కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సహా పంక్తి భోజనాలు చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజ్, కలువల సమూయేలు, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకె జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, ఈర్ల సదానందం, దాసరి సదానందం, రామగిరి కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్

## దంపతులకు సన్మానం



**మంథని / పెద్దపల్లి, జనవరి -1 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణం కు చెందిన విశ్వహిందూ పరిషత్ మంథని అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా గా నియమితులైన బోట్ల అంజనేయులు అడ్వకేట్ దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది. సనాతన ధర్మ గీత ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి మేడ గోని రాజమౌళి గౌడ్ భగవద్గీతను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మంథని బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరిబాబు , గర్రెపల్లి వెంకన్న, కెక్కర్ల అనిల్ , మిరియాల సాగర్, తదితరులు పాల్గొని అడ్వకేట్ దంపతులను అభినందించడం జరిగింది.

# జై భీమ్ లో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న చేరిక

## - గట్టడి రాజ్ కుమార్





**ఆర్మూర్ / నిజామాబాద్, జనవరి - 01 (న్యూస్ 9):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు రాజయ్య జై భీమ్ లో చేరినాడు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జై భీమ్ గురించి మాట్లాడుతూ... కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చిన దగ్గర ఉండి తీరుస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సమావేశంలో అన్ని వర్గాల వాళ్లు జై భీమ్, జై జై భీమ్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా జై భీమ్ కార్యకర్తలు ఆయనకు సన్మానం చేసారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంథని ఎమ్మెల్యే పుట్ట మధుకర్





**మంథని / పెద్దపల్లి, రవీందర్ నేత, జనవరి -01( న్యూస్ 9):** మంథని నియోజక వర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండల కేంద్రంలో బొడ్డు లక్ష్మీనారాయణ, డొంగేరి బుచ్చయ్య, బొమ్మన మొండక్కలు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నీవళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మంథని బస్సు డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు

## డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్

**మంథని / పెద్దపల్లి,చేరాలరవీందర్ నేత, జనవరి -01 (న్యూస్ 9):** మంథని బస్సు డిపో నందు డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలు 2025 , జనవరి- 01 నుండి జనవరి -30 వరకు ప్రారంభించినారు. ముఖ్యఅతిథి గా పెద్దపల్లి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ హాజరై డ్రైవర్ల కు ప్రమాదాలు జరగకుండా విలువైన సలహాలు సూచనలను ఇవ్వడం జరిగినది. మంథని డిపో మేనేజర్ డ్రైవర్ల కి డ్రైవింగ్ చేయడం లో , ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగినది. మంథని డిపో జీరో ఆక్సిడెంట్ డిపో గా ఉన్నందుకు డిపో సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో మంథని డిపో మేనేజర్ వి. శ్రవణ్ కుమార్, ఎల్ హెచ్ . శ్రీనివాస్, ఆర్ హెచ్ సి. వెంకటేశ్వర్లు, ఎస్.డి.ఐ. గోపాల్, డ్రైవర్లు, మెకానిక్ లు, కండక్టర్ లు డిపో సిబ్బంది పాల్గొన్నారు.



# 16 మంది టీచర్లపై వేటు

**హైదరాబాద్, జనవరి1:** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్,జనవరి1:** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# సూర్యపేట జిల్లాలో విషాదం

## వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

**సూర్యాపేట,జనవరి1:** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

## మృతి చెందిన భార్యాభర్తలు

**జగిత్యాల,జనవరి1:** ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# లక్నోలో దారుణం

## తల్లితో నలుగురు చెల్లెళ్లను హత్య చేసిన యువకుడు

**లక్నో, జనవరి1:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. ఓ హోటల్‌లో తన తల్లితో పాటు నలుగురు చెల్లెళ్లను హత్య చేశాడు ఓ యువకుడు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెంట్రల్ లక్నో డిప్యూటీ కమిషనర్ రవీణ త్యాగి తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని లక్నోలోని శరణ్‌జిత్ హోటల్‌లో ఓ యువకుడు తన తల్లి, నలుగురు చెల్లెళ్లతో దిగాడు. తల్లి, చెల్లెళ్లు గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత సోదరుడు అత్యంత దారుణంగా హతమార్చాడు. హోటల్ సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులను ఆలియా(9), అల్షియా(19), అక్ష(16), రహమీన్(18), తల్లి ఆస్మాగా పోలీసులు గుర్తించారు. నిందితుడు ఆర్షద్(24) ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆర్షద్ తన కుటుంబ సభ్యులను హతమార్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. వీరంతా ఆగ్రాకు చెందిన వారని పోలీసులు పేర్కొన్నారు.

# గాయని శివశ్రీని పెళ్లాడనున్న ఎంపీ తేజస్వి సూర్య

**బెంగళూరు, జనవరి1:** దేశంలోనే అత్యంత పిన్న వయస్సు ఎంపీలలో ఒకరిగా గుర్తింపు పొందిన తేజస్వి సూర్య ఓ ఇంటివారు కాబోతున్నారు. బెంగళూరు సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున వరుసగా రెండోసారి గెలిచిన తేజస్వి సూర్య.. చెన్నైకి చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీతం, భరతనాట్య కళాకారిణి అయిన శివశ్రీ స్కంద ప్రసాద్‌ను పెళ్లి చేసుకోబోతున్నారు. ఈ విషయాన్ని ఎంపీ తేజస్వి సూర్యనే బెంగళూరులో నిన్న ప్రకటించారు. మార్చి 24వ తేదీన బెంగళూరులోనే ఆయన వివాహం జరగనుంది. శివశ్రీ శాస్త్ర యూనివర్సిటీ నుంచి బయో ఇంజినీరింగ్ పూర్తి చేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి భరతనాట్యంలో ఎంఏ, మద్రాస్ సంస్కృత కాలేజీలో సంస్కృతంలో ఎంఏ పట్టా పుచ్చుకున్నారు. పొన్నియిన్ సెల్వన్ పార్ట్ -2లో కన్నడ వర్షన్‌లో శివశ్రీ ఓ పాట ఆలపించారు. ఆమె యూట్యూబ్ చానెల్‌కు 2 లక్షల మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. తేజస్వి సూర్య వృత్తి రీత్యా లాయర్. కానీ ప్రస్తుతం ఆయన బెంగళూరు సౌత్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 ఎంపీ ఎన్నికల్లోనూ ఆయన గెలుపొందారు. 2019 ఎన్నికల్లో 3.31 లక్షల ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. తేజస్వి చేతిలో కాంగ్రెస్ నేత బీకే హరిప్రసాద్ ఓడిపోయారు. 2020 నుంచి భారతీయ జనతా యువ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

# న్యూఇయర్ వేడుకల్లో అపశృతి.. ఒకరి మృతి

**అమరావతి, జనవరి1:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ సంతోషంగా కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు జరుపుకున్న ఆ కుటుంబంలో ఒక్కసారిగా విషాదం నెలకొంది. విశాఖపట్నం గాజువాక పట్టణంలో వడ్లపూడి రజకవీధిలో నిన్న రాత్రి న్యూ ఇయర్ సెలబ్రెషన్స్‌లో భాగంగా క్రాకర్ కాలుస్తుండగా ఒక్కసారిగా పేలి,సుద్దమళ్ల శివ అనే వ్యక్తి నుదుడిపై తీవ్రగాయమై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే కూర్మన్నపాలెం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించడంతో స్నేహితులు, కుటుంబ సభ్యులు బోరున రోధించారు. బుధవారం ఘటనా స్థలాన్ని పరిశీలించిన దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# హైదరాబాద్ మెట్రో రైల్ డీపీఆర్‌లకు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్రో కారిడార్ల పొడిగింపునకు సంబంధించిన డీపీఆర్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో హైదరాబాద్ ఉత్తర భాగంలో మెట్రో రైల్ కల నెరవేరబోతున్నది. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు 23 కిలోమీటర్లు, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు 22 కిలోమీటర్లు మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.వెంటనే డీపీఆర్‌లను తయారు చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్యారడైజ్ నుంచి మేడ్చల్ (23 కి.మీ లైన్) : ఈ లైన్లో? తాడ్‌బంద్, సుచిత్ర, కొంపల్లి, కండ్లకోయ మీదుగా మేడ్చల్ వరకు మెట్రో రైల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు.జేబీఎస్ నుంచి మేడ్చల్ (22 కి.మీ లైన్) : కారా?నా, తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వరకు ఈ మెట్రో రైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# దేశీయ రూట్లలో వై-ఫై సేవలు.. ఎయిర్ ఇండియా విమానాల్లో ఫస్ట్..!




**హైదరాబాద్:**టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకున్నది. తన దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ సర్వీసులు అందిస్తున్నట్లు బుధవారం ప్రకటించింది. తన ఎయిర్ బస్ ఏ350, బోయింగ్ 787-9, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో విమానాల్లో వై-ఫై కనెక్టివిటీ అందిస్తున్నట్లు తెలిపింది. దేశీయంగా విమానాల్లో ఇన్-ఫ్లైట్ వై-ఫై ఇంటర్నెట్ కనెక్టివిటీ ఆఫర్ చేస్తున్న తొలి సంస్థగా టాటా సన్స్ ' ఎయిర్ ఇండియా నిలిచింది.గతేడాది జూలైలో అంతర్జాతీయ రూట్లలో నడిచే విమానాల్లో వై-ఫై సర్వీస్ ఆఫర్ చేసింది విస్తారా ఎయిర్ లైన్స్. అయితే, నవంబర్‌లో ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్ లైన్స్ విలీనమైంది. విమాన ప్రయాణికులకు మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాల్లో వై-ఫై ద్వారా ఇంటర్నెట్ సేవలు ఉపయోగించుకునేందుకు వెసులుబాటు కల్పించాలని టెలికం శాఖ గత నవంబర్ నెలలో ప్రకటించింది. 10 వేల అడుగుల ఎత్తున ప్రయాణిస్తున్న విమానంలో ఈ వై-ఫై సేవలు అందుబాటులోకి తేవాలని పేర్కొంది.ఈ నేపథ్యంలో దేశీయ రూట్లలో ప్రయాణించే విమాన సర్వీసుల్లో వై-ఫై కనెక్టివిటీ తెస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ రూట్లలో నడిచే ఎయిర్ బస్ ఏ350, సెలెక్ట్ ఎయిర్ బస్ ఏ321 నియో, బోయింగ్ బీ787-9 విమనాల్లో ఎయిర్ ఇండియా తెలిపింది. ఇంట్రడ్యూసరీ పీరియడ్‌లో భాగంగా దేశీయ సర్వీసుల్లో వై-ఫై సేవలు కాంప్లిమెంటరీగా అందిస్తారు.'వై-ఫై సేవలు అందుబాటులోకి రావడంతో ప్రయాణికులు విమానంలో ప్రయాణిస్తున్నప్పుడు ఒకటి కంటే ఎక్కువ పరికరాలతో ఇంటర్నెట్ తో కనెక్ట్ కావచ్చు. నెట్ బ్రౌజింగ్, సోషల్ మీడియాలో చాటింగ్ చేయొచ్చు. బంధు మిత్రులకు టెక్స్ మెసేజ్‌లు పంపొచ్చు' అని ఎయిర్ ఇండియా తెలిపింది.

# ఫైనాన్స్ వేధింపులతో యువకుడి మృతి



**కమలాపూర్, జనవరి 1:** ఫైనాన్స్ వేధింపులతో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఆకునూరి రాకేశ్(24) ఆర్మాన్ ఫైనాన్స్ కంపెనీలో రూ.75 వేల అప్పు తీసుకున్నాడు. ఇందుకు నెలకు రూ. 4,350 చొప్పున 24నెలలు చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు నెలలుగా కిస్తీ చెల్లించలేదు.ఫైనాన్స్ సిబ్బంది డబ్బుల కోసం ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురిచేశారు. దీంతో మానసిక ఒత్తిడికి గురైన రాకేష్‌కు మంగళవారం గుండెపోటు రావడంతో చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేకనే తన భర్త మృతి చెందినట్లు మృతుడి భార్య వైష్ణవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. రాకేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా 2024..!



**హైదరాబాద్:**ప్రపంచవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ముగిశాయి. అన్ని దేశాల ప్రజలు 2024కు గుడ్‌బై చెప్పి 2025లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా వాతావరణ కేంద్రం 2024 సంవత్సరానికి సంబంధించి ఓ కీలక విషయం చెప్పింది. 1901 నుంచి గడిచిన 124 ఏళ్లలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని వెల్లడించింది. 2024లో నేలపై కనిష్ఠ ఉష్ణోగ్రతల సగటు సాధారణ సగటు కంటే 0.65 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉందని పేర్కొంది.1901 నుంచి 2020 వరకు నమోదైన దీర్ఘకాలిక సగటు కంటే ఇది చాలా ఎక్కువని భారత వాతావరణ కేంద్రం డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మొహపాత్ర తెలిపారు. అందుకే 2024 ఏడాది గత 124 ఏళ్లలో అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిందని అన్నారు. దాంతో ఇప్పటివరకు అత్యంత వేడి సంవత్సరంగా నమోదై ఉన్న 2016 రెండో స్థానానికి వెళ్లిపోయిందని చెప్పారు. 2016లో నేలపై సాధారణ కనిష్ఠ సగటు ఉష్ణోగ్రత కంటే 0.54 సెల్సియస్ ఎక్కువగా నమోదైందని అన్నారు.వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్, క్లైమేట్ సెంట్రల్ అనే రెండు వాతావరణ శాస్త్రవేత్తల బృందాలు ప్రతి ఏడాది ఉష్ణోగ్రత రిపోర్టులు అందిస్తాయి. 2024లో మొత్తం 41 కిపైగా రోజులు ప్రమాదకరమైన వేడి కలిగిన రోజులుగా రికార్డయ్యాయని వాతావరణ శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఆన్‌లైన్‌లో సైబర్ సెక్యూరిటీ, ఏఐ డేటా సైన్స్ కోర్సుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**కాచిగూడ,జనవరి 1:** కేంద్ర ప్రభుత్వం అమోదించిన నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏఐ డేటా సైన్స్,సైబర్ సెక్యూరిటబిగ్ డేటా కోర్సులకు తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సాయి శ్రీమాన్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమోదించిన 100కు పైగా అంతర్జాతీయ పేర్కొన్నారు.

# కార్ల విక్రయాలు అదరహో.. గ్రామీణ ప్రాంతాలతో కలిపి 43 లక్షల కార్ల సేల్స్..!



**హైదరాబాద్:** కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో రోజు రోజుకు స్పేసియస్‌గా మెరుగైన సేఫ్టీ ఫీచర్లతో వస్తున్న ఎస్‌యూవీ కార్ల వైపు మొగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో 2024లో 43 లక్షల కార్ల అమ్మకాలు జరిగాయి. మార్కెట్ లీడర్ మారుతి సుజుకి మొదలు హ్యుండాయ్ మోటార్ ఇండియా, టాటా మోటార్స్, టయోటా కిర్లోస్కర్ మోటార్, కియా ఇండియా సంస్థలు బెస్ట్ సేల్స్ జరిపాయి. 2023లో 41.1 లక్షల కార్ల అమ్ముడైతే, 2024లో సుమారు 43 లక్షల యూనిట్ల కార్లు సేల్ అయ్యాయి. మొత్తం కార్ల విక్రయాల్లో గ్రామీణ ప్రాంతాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.టాప్‌లోనే మారుతి సుజుకి2023తో పోలిస్తే 2024లో కార్ల విక్రయాలు 4.5 నుంచి 4.7 శాతం పెరిగాయని మారుతి సుజుకి మార్కెట్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ చెప్పారు. గత ఆరేండ్లలోనే హోల్‌సేల్ అండ్ రిటైల్ సేల్స్‌లో మారుతి సుజుకి మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. 2018లో 17,51,919 కార్లు అమ్ముడైతే, 2024లో 17,90,977 కార్లు విక్రయించింది మారుతి సుజుకి. రిటైల్ మార్కెట్లోనూ 2024లో 17,88,405 కార్లు విక్రయిస్తే, 2023లో 17,26,661 కార్లు అమ్ముడయ్యాయని పార్థో బెనర్జీ చెప్పారు. గత ఏడాది కాలంగా చిన్న నగరాలు, పట్టణాలకు, గ్రామాలకూ తమ నెక్సా నెట్ వర్క్ విస్తరిస్తున్నట్లు తెలిపారు. గత నెలలో 16 శాతం సేల్స్ పెరిగారు. 2023 డిసెంబర్ నెలలో 1,04,778 యూనిట్లు విక్రయిస్తే దేశీయంగా 2024 డిసెంబర్ నెలలో 1,30,117 కార్లు అమ్ముడయ్యాయి. ఏడాది క్రితంతో పోలిస్తే డిసెంబర్ నెల కార్ల విక్రయాలు 24.18 శాతం ఎక్కువ.2023తో పోలిస్తే స్వల్పంగా హ్యుండాయ్ వృదిమారుతి సుజుకి ప్రత్యర్థి సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా 2024లో రికార్డు స్థాయిలో కార్ల విక్రయాలు జరిపింది. 2023లో 6,02,111 కార్లు విక్రయిస్తే 2024లో స్వల్పంగా పుంజుకుని 6,05,433 కార్లు విక్రయించింది. దేశీయంగా కార్ల విక్ర మార్కెట్లలో 67.6 శాతం పొందినట్లు తెలిపింది. 2023తో పోలిస్తే గత డిసెంబర్ నెలలో హ్యుండాయ్ 42,750 నుంచి 1.3 శాతం తగ్గి 42,208 యూనిట్లు తగ్గాయి.మూడో స్థానంలో టాటా మోటార్స్‌టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ విభాగాలు వరుసగా నాలుగో ఏడాది అత్యధికంగా 5.65 లక్షల కార్లను విక్రయించాయి. 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో కార్ల విక్రయాలు ఒక శాతం వృద్ధి చెందాయి. 2023లో 43,675 యూనిట్లు విక్రయిస్తే, 2024లో 44,289 కార్లు అమ్ముడయ్యాయి.టయోటా కిర్లోస్కర్ ది బెస్ట్ మరో కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ మోటార్స్ సైతం 2024 కార్ల విక్రయాల్లో బెస్ట్ రికార్డు నమోదైంది. 2023తో పోలిస్తే 2024లో 40 శాతం కార్ల విక్రయాలు పెంచుకుంది. 2023లో 2,33,346 కార్లు అమ్ముడైతే 2024లో 3,26,329 కార్లు విక్రయించింది. టయోటా కిర్లోస్కర్ కార్ల విక్రయాల్లో ఎస్‌యూవీలు, ఎంవీపీలు కీలక భూమిక పోషించాయి.కియా ఆరు శాతం గ్రోత్.. మహీంద్రా 18 శాతం వృద్ధిదక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా 2023తో పోలిస్తే 2024లో ఆరు శాతం కార్ల విక్రయాలు పెంచుకున్నది. 2023లో 2,40,919 యూనిట్ల కార్లు విక్రయిస్తే, 2024లో 2,55,038 యూనిట్లకు పెంచుకున్నది. మరోవైపు దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా 2023 డిసెంబర్ తో పోలిస్తే 18 శాతం సేల్స్ పెంచుకున్నది. 2023 డిసెంబర్ నెలలో 35,174 యూనిట్ల కార్లు అమ్ముడైతే, 2024 డిసెంబర్ నెలలో 41,424 యూనిట్ల కార్లు అమ్ముడయ్యాయి. నిసాన్ మోటార్స్ 2023తో పోలిస్తే 2024 డిసెంబర్ నెలలో 51.42 శాతం గ్రోత్ నమోదు చేసుకుంది.

# 40 ఏళ్లు దాటిన స్త్రీలు కచ్చితంగా ఈ ఆహారాలను తీసుకోవాలి



**హైదరాబాద్:** వయస్సు పైబడుతున్న కొద్దీ స్త్రీలలో శక్తి సన్నగిల్లుతుందన్న విషయం అందరికీ తెలిసిందే. పురుషుల కన్నా స్త్రీలే ముందుగా బలహీనంగా మారుతారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన స్త్రీలలో కండరాలు బలహీనంగా మారుతాయి. ఎముకలు దృఢత్వాన్ని కోల్పోతాయి. దీంతో చిన్న పనిచేసినా అలసిపోతుంటారు. అయితే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన స్త్రీలు ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే శరీరానికి శక్తి లభించడమే కాదు, ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఇక ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.కోడిగుడ్లు..కోడిగుడ్లలో ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల కోడిగుడ్లను తింటే సుమారుగా 13 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. కనుక 40 ఏళ్లు దాటిన మహిళలు రోజుకు ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. కోడిగుడ్లలో శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా పలు అమైనో యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక మహిళలు రోజుకు ఒక కోడిగుడ్డును తినాల్సి ఉంటుంది. అదేవిధంగా వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను తింటుండాలి. ముఖ్యంగా సముద్రపు చేపలను తినాలి. 100 గ్రాముల సముద్రపు చేపలను తింటే సుమారుగా 25 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడును యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి.బాదంపప్పు..బాదంపప్పులోనూ ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టుకుని ఉదయం తినాలి. 100 గ్రాముల బాదంపప్పును తింటే సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. బాదంపప్పులో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం సురక్షితంగా ఉంటుంది. ఈ పప్పులను తినడం వల్ల స్త్రీలు అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు. అలాగే మొలకెత్తిన పెసలను కూడా రోజూ తినవచ్చు. 100 గ్రాముల పెసలను తినడం ద్వారా సుమారుగా 24 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. పెసలు చాలా సులభంగా జీర్ణం అవుతాయి. వీటిల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరానికి కావల్సిన పోషకాలు పెసల ద్వారా లభిస్తాయి. దీంతో స్త్రీలు ఆరోగ్యంగా ఉంటారు.పప్పు దినుసులు..పప్పు దినుసులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా ప్రోటీన్లను సమృద్ధిగా పొందవచ్చు. 100 గ్రాముల పప్పు దినుసులను తింటే సుమారుగా 25 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. పప్పు దినుసుల ద్వారా వృక్ష సంబంధ ప్రోటీన్లు అందుతాయి. ఇవి జీర్ణక్రియను పెంపొందిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. స్త్రీలను అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. కాబట్టి పప్పు దినుసులను వారు కచ్చితంగా తినాలి. అలాగే ప్రోటీన్ల కోసం చియా విత్తనాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. 100 గ్రాముల చియా విత్తనాలను తింటే సుమారుగా 17 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ విత్తనాల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను పెంచుతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి.

# న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్:**చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్?లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు.

న్యూఇయర్ సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులువరంగల్: నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బుధవారం తెల్లవారుజామునుంచే ఆలయాలకు భక్తులు క్యూకట్టారు. ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వరంగల్ భద్రకాళీ ఆలయం, వేయిస్తంభాల దేవాలయం, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. అలాగే భద్రాద్రి రామాలయంలో ఈరోజు స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దశావతారాల్లో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అలాగే చిలుకూరు బాలాజీ ఆలయం, హిమాయత్?నగర్, జూబ్లీహిల్స్?లోని టీటీడీ ఆలయాలకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. చిలుకూరు బాలాజీని లక్ష మందికి పైగా దర్శించుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు. అలాగే హిమాయత్ నగర్ ఆలయంలో తెల్లవారు జామున 4 నుంచి శ్రీవారి సేవలు, వీఐపీ, సర్వ దర్శనలు ఉంటాయని ఏఈఓ రమేశ్?తెలిపారు. జూబ్లీహిల్స్ టీటీడీ ఆలయంలో ఉదయం 7 నుంచి దర్శనాలు, సేవలు మొదలవుతాయని తెలిపారు. ఈ రెండు చోట్ల తిరుపతి లడ్డూ విక్రయాలు ఉంటాయన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం కాణిపాక ఆలయానికి విచ్చేసే ప్రతి భక్తుడికి స్వామి దర్శన భాగ్యం కల్పిస్తామని ఈవో పెంచలకిషోర్ తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు ఉభయదారుల ఆధ్వర్యంలో అభిషేకం, అనంతరం మూల విరాట్‌కు చందనాలంకారం వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొత్త ఏడాది వేళ.. 89 లక్షల మేర ట్రాఫిక్ చలాన్లు జారీ

**ముంబై:** కొత్త సంవత్సరం సందర్భంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టారు. రికార్డు స్థాయిలో సిబ్బందిని మోహరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు రూ.89 లక్షల మేర చలాన్లు జారీ చేశారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. దేశ వాణిజ్య రాజధాని ముంబై, న్యూ ఇయర్ వెల్‌కమ్ పార్టీలతో హోరెత్తింది. ఈ నేపథ్యంలో నగరంలో భారీగా పోలీసులను మోహరించారు. డిసెంబర్ 31న సాయంత్రం, రాత్రి వేళ ఎనిమిది మంది అదనపు కమిషనర్లు, 29 మంది డిప్యూటీ కమిషనర్లు, 53 మంది అసిస్టెంట్ కమిషనర్లు, 2184 మంది ఇన్స్పెక్టర్లు, 12,000 మందికి పైగా కానిస్టేబుళ్లు విధుల్లో ఉన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నిఘా పెట్టారు.కాగా, న్యూ ఇయర్ ఈవ్ వేళ రూ.89 లక్షల మేర జరిమానాలను ముంబై ట్రాఫిక్ పోలీసులు విధించారు. ట్రాఫిక్ నేరాలకు సంబంధించి మొత్తం17,800 ఈ-చలాన్‌లు జారీ చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినందుకు 2,893 చలాన్లు, హెల్మెట్ లేకుండా రైడింగ్‌కు 1,923, సిగ్నల్స్ జంపింగ్‌కు 1,731, ప్రజా రవాణా వాహనాలకు సంబంధించి 1,976, స్పీడ్ లిమిట్ ఉల్లంఘనలకు 842, సీటు బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేసినందుకు 432 చలాన్లు జారీ చేశారు.మరోవైపు మద్యం తాగి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు రద్దీ ప్రాంతాల్లో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేశారు. డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. దీంతో మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి 153 చలాన్లు జారీ చేశారు. అలాగే డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటంపై 109, ట్రిపుల్ రైడింగ్‌కు 123, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడంపై 40, ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసినందుకు రెండు చలాన్లు జారీ చేశారు.



ఇలా న్యూ ఇయర్ ఈవ్ వేళ జారీ చేసిన చలాన్ల మొత్తం రూ.89,19,750 అని ట్రాఫిక్ పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇంటికి ఇసుక ఉచితం!

**హైదరాబాద్:** రాష్ట్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త! రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు కొత్త సంవత్సర కానుక ఇవ్వనుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు సమాచారం. ఇందిరమ్మ పథకం కింద ఇళ్లు పొందిన లబ్ధిదారులకు సిమెంటు, ఇనుమును సంబంధిత కంపెనీలతో మాట్లాడి, తక్కువ ధరకే అందించాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం.. తాజాగా ఇసుకను ఉచితంగా అందించాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. వాస్తవానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినప్పుడు కేవలం సొంత స్థలం ఉన్నవారు ఇంటిని నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు, స్థలం లేని వారికి స్థలమిచ్చి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని మాత్రమే చెప్పింది.కానీ, ప్రస్తుత పరిస్థితులు, ఇంటి నిర్మాణంలో కీలకమైన ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు మార్కెట్‌లో చుక్కలనంటుతున్న నేపథ్యంలో సిమెంటు, ఇనుమును తక్కువ ధరకు అందించాలనే యోచనకు వచ్చింది. ఇసుకను మాత్రం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించినట్టు సమాచారం. ఒక్కో ఇంటికి ఎంత



మేర ఇసుక అవసరమనే అంశాన్ని చెబుతూ గృహ నిర్మాణ సంస్థ పంపిన ప్రతిపాద నలపై ప్రభుత్వం అంచనాలు వేస్తోంది. ఈ మేరకు ఒక్కో ఇంటికి 25 క్యూబిక్ మీటర్ల ఇసుక (దాదాపు 37-40 టన్నులు) అవసరం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా మంజూరు చేసే మొత్తం 4.50 లక్షల ఇళ్లకు 112 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అధికారులు ప్రభుత్వానికి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసరమయ్యే ఇసుకను ఉచితంగా అందించే అంశంపై ప్రభుత్వం ఖనిజాభివృద్ధి సంస్థతో చర్చించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో ఇసుక లభ్యమవుతోంది? ఎంత ధర ఉంది? అనే వివరాలను సేకరిస్తోంది.కాగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో టన్ను ఇసుక ధర రూ.1400-1500 వరకు పలుకుతోంది. ఇందులోనూ రకాలున్నాయి. ఈ ధరలు ప్రాంతాలు, డిమాండ్‌ను బట్టి మారుతుంటాయి. ఉదాహరణకు ఖమ్మంలో టన్ను ఇసుక ధర రూ.1400 పలికితే.. అదే హైదరాబాద్‌లో రూ.1600-1700 వరకు పలుకుతోంది. మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పుడు ఇదే ఇసుకను టన్ను రూ.2200-2400 వరకు కూడా విక్రయించామని ఒక ఇసుక వ్యాపారి 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. ఒక్కో ఇంటికి దాదాపు 37-40 టన్నుల ఇసుక అవసరమవుతుంది. దీని ప్రకారం టన్ను ధర సగటున రూ.1500 అనుకుంటే.. ఒక్కో ఇంటికి ప్రభుత్వం అదనంగా రూ.60 వేల వరకు వెచ్చించాల్సి ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెంలో రెండు ర్యాంపుల్లో, ములుగు జిల్లాలో ఒకట్రెండు, కాళేశ్వరం దగ్గర ఉన్న ర్యాంపుల్లో ఇసుక అందుబాటులో ఉంది.

# హైదరాబాద్‌లోని ఈ ప్రాంత వాసులకు అదిరిపోయే గుడ్ న్యూస్..

**హైదరాబాద్:** నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్ పేట్‌లకు మెట్రో పొడగించాలని నిర్ణయించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించి డీపీఆర్‌ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశించినట్లు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్యారడైజ్- మేడ్చల్(23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్ పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం ఆదేశించారట. కాగా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుండి తాడ్‌బన్డ్, బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్ కు 22 కిలోమీటర్ల పొడవునా ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు. గత మల్కాజ్ గిరి ఎంపీగా ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని, అయినా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలను కూడా తీసుకోవలసిందిగా మెట్రో ఎండీని ముఖ్యమంత్రి ఆదేశించారు.డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు ఎండీ చెప్పారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బి' భాగాన్ని కూడా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు మెట్రో ఎండీ తెలిపారు.



# వామ్మో.. ఇలాంటి ఆహారాన్ని మనం లొట్టలేసుకుని తింటున్నామా..

**హైదరాబాద్:** న్యూ ఇయర్ రోజు సైతం జీహెచ్ఎంసీ ఆహార భద్రతా అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లపై దాడులు చేపట్టారు. కొంపల్లి, సుచిత్రలోని పలు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్‌ల్లో కల్తీ ఆహారాన్ని గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు షాక్ అయ్యారు.హైదరాబాద్: న్యూ ఇయర్ రోజు సైతం జీహెచ్ఎంసీ ఆహార భద్రతా అధికారులు హోటళ్లు, రెస్టారెంట్ల పై దాడులు చేపట్టారు. కొంపల్లి సుచిత్ర లోని పలు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. ఉలవచారు, మల్నాడు కిచెన్, ట్రైన్ థీమ్ రెస్టారెంట్‌ల్లో కల్తీ ఆహారాన్ని గుర్తించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు షాక్ అయ్యారు. నాన్ వెజ్ ఐటమ్స్‌లో సింథటిక్ ఫుడ్ కలర్స్ కలిపినట్టు గుర్తించారు. కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడంపై యాజమాన్యాన్ని ప్రశ్నించారు.కిచెన్‌లో బొద్దింకలు ఉండడాన్ని



ఫుడ్ సేఫ్టీ అధికారులు గుర్తించారు. అలాగే కుళ్లిపోయిన కూరగాయలు, కాలం చెల్లిన మసాలాలు వాడుతున్నట్లు తనిఖీల్లో తేల్చారు. తుప్పుపట్టిన ఫ్రిడ్జ్‌లో వెజ్, నాన్ వెజ్ ఆహార పదార్థాలు ఒకే చోట నిల్వ చేస్తున్నారని, చికెన్‌పై బటర్ అప్లై చేయడానికి రెస్టారెంట్లు పెయింటింగ్ బ్రష్ వాడుతున్నట్లు నిర్ధరించారు. హోటళ్ల యాజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించడం లేదని ఆహార భద్రతా అధికారులు తేల్చారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో జీహెచ్ఎంపీ ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటళ్లు, రెస్టారెంట్లే లక్ష్యంగా వరస దాడులు చేస్తున్నారు. తనిఖీల్లో హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు వాటిని నడిపిస్తున్న తీరు చూసి అవాక్కవుతున్నారు. అపరిశుభ్ర వంటగదులు, కుళ్లిన మాంసం, పాడైపోయిన కూరగాయలు, కాలం చెల్లి మసాలాలు, అనుమతులు లేకుండా బిజినెస్ చేయడం వంటి అనేక అంశాలను వెలుగులోకి తెస్తున్నారు. ప్రజల ప్రాణాలను హరించాలని చూసే యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటున్నారు. అయితే అధికారులు ఎన్ని చర్యలు చేపట్టినా మిగతా వారిలో ఏమాత్రం లేదు.

# జనం మీదకు దూసుకెళ్లిన కారు.. పది మంది మృతి, 30 మందికి గాయాలు



**వాషింగ్టన్:** కొత్త ఏడాది ఆరంభంలో విషాదం జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేట్ చేసుకుంటున్న జనం మీదకు ఒక కారు దూసుకెళ్లింది. ఈ సంఘటనలో పది మంది మరణించారు. 30 మందికిపైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరుగవచ్చని తెలుస్తున్నది. అమెరికాలోని న్యూ ఓర్లీన్స్‌లో ఈ సంఘటన జరిగింది. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బోర్బన్ స్ట్రీట్‌లో నూతన సంవత్సర వేడుకలకు వేలాది మంది తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజామున 3:15 గంటల సమయంలో ఒక కారు వేగంగా అక్కడున్న జనంపైకి దూసుకెళ్లింది. దీంతో సుమారు పది మంది అక్కడికక్కడే మరణించారు. 30 మందికిపైగా గాయపడ్డారు. వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా, ఈ సంఘటన తర్వాత వాహనం డ్రైవర్ కిందకు దిగి కాల్పులు జరిపినట్లు అక్కడున్న కొందరు వ్యక్తులు తెలిపారు. దీంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరుపడంతో ఆ వ్యక్తి పారిపోయినట్లు చెప్పారు. ఈ సంఘటన నేపథ్యంలో బోర్బన్ స్ట్రీట్‌ను పోలీసులు బ్లాక్ చేసినట్లు వెల్లడించారు. మరోవైపు ఈ బీభత్సానికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# గాంధీజీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**రామంతాపూర్,జనవరి 1 :** మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం ఉప్పల్ భారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్‌లో గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీమన్నారు. భారత్ యువజన సంఘం మొదటి నుంచి అనేక సేవాకార్యక్రమాలు చేస్తున్నారన్నారని ప్రశంసించారు.భవిష్యల్ కూడా సేవా కార్యాకార్యక్రమాలు కొనసాగించాలిని ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, యువజన సంఘం నేతలు దుబ్బ నర్సింహారెడ్డి, అర్జున్ కారొఫరేటర్లు ప్రభుదాసు, గంధం నాగేశ్వర్‌రావు, సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో జల్లికట్టు ప్రారంభం.. ఒకరికి తీవ్రగాయాలు

**అమరావతి:** సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జల్లికట్టు సంబరాలు ఏపీలో ముందుగానే ప్రారంభమయ్యాయి. బుధవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రారంభం కాగా నెలరోజుల పాటు కొనసాగనున్నాయి. తమిళనాడు సంస్కృతిలో భాగమైన జల్లికట్టు సమీప జిల్లాల వాసులు కూడా కొన్నేళ్ల నుంచి జల్లికట్టు ప్రారంభించారు.ప్రతి యేట జనవరి 1వ తేదీన ఘనంగా నిర్వహించి ప్రతిరోజు సంబరాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ బైరెడ్డిపల్లి మండలం గౌనీతిమ్మేపల్లి గ్రామంలో కోడెద్దుల పరుగు పందెంను(జల్లికట్టు) తిలకించడానికి గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎద్దులను పరుగుకు వదిలే ముందు వాటి కొమ్ములకు బహుమతులు కట్టి వదులుతారు. కొమ్ములకు కట్టిన బహుమతులను లాక్కోవడం కోసం ప్రాంగణంలో యువత పోటీ పడుతుంటారు.ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన జల్లికట్టులో ఎద్దులను ఆపే క్రీడల్లో భాగంగా ఒక యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. ఈ సంబరాలకు నిర్వాహకులతో పాటు స్థానిక అధికారులు, పోలీసులు, ప్రభుత్వం కూడా అన్ని రకాల ఏర్పాట్లు చేసింది.



# కోర్టు విచారణకు ముందు.. బంగ్లాదేశ్‌లో అరెస్టైన చిన్మయ్ దాస్ లాయర్ ఆసుపత్రిపాలు

**కోల్‌కతా:** బంగ్లాదేశ్‌లో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ కేసుపై గురువారం అక్కడి హైకోర్టులో విచారణ జరుగనున్నది. అయితే ఆయన తరుపు వాదిస్తున్న న్యాయవాది అస్వస్థత చెందారు. అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. ఈ నేపథ్యంలో చిన్మయ్ దాస్ కేసు విచారణపై సందిగ్ధత నెలకొన్నది. బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం అరెస్ట్ చేసిన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ తరుపున 88 ఏళ్ల లాయర్ రవీంద్రనాథ్ ఘోష్ వాదిస్తున్నారు. బంగ్లాదేశ్‌లోని హిందువుల హక్కుల కోసం కూడా ఆయన పోరాడుతున్నారు. కాగా, న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ డిసెంబర్ రెండో వారంలో భారత్‌కు వచ్చారు. పశ్చిమ బెంగాల్ ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాక్‌పూర్‌లో తన కుమారుడితో కలిసి ఉంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత కునాల్ ఘోష్ మంగళవారం ఆయనను కలిశారు. ఆ తర్వాత న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ తన కుమారుడి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అయితే ఛాతిలో నొప్పి రావడంతో కోల్‌కతాలోని సేథ్ సుఖ్‌లాల్ కర్నానీ మెమోరియల్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.మరోవైపు బంగ్లాదేశ్‌లో అరెస్టైన చిన్మయ్ కృష్ణ దాస్ బెయిల్‌ను చిట్టగాంగ్ హైకోర్టు నిరాకరించింది. జనవరి 2 వరకు ఆయనకు రిమాండ్ విధించింది. గురువారం రిమాండ్ గడువు ముగియనుండగా చిన్మయ్ కృష్ణ దాస్‌ను కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే ఆయన అక్రమ అరెస్ట్ కేసును వాదిస్తున్న న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ అస్వస్థతకు గురై కోల్‌కతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్మయ్ దాస్ కేసు విచారణ కోసం బంగ్లాదేశ్‌లోని హైకోర్టుకు ఆయన హాజరయ్యే పరిస్థితిలో లేనట్లు తెలుస్తున్నది.



## తొలి రోజు రూ.79 వేలు దాటిన బంగారం..
# అదే బాటలో వెండి..!



**హైదరాబాద్:**కొత్త సంవత్సరంలో తొలి రోజు బులియన్ మార్కెట్లో ధగధగలు నమోదయ్యాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర తులం రూ.440 వృద్ధి చెంది రూ.79,390 పలికింది. స్టాకిస్టులు తాజాగా కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడంతో బంగారం ధర పెరిగింది. మంగళవారం తులం బంగారం ధర (99.9 శాతం స్వచ్ఛత) రూ.78,950 పలికింది. ఇక 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర బుధవారం రూ.440 వృద్ధితో రూ.78,840లకు చేరుకున్నది. మంగళవారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం ధర రూ.78,400 వద్ద స్థిర పడింది.మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.800 వృద్ధితో రూ.90,500 వద్ద స్థిర పడింది. మంగళవారం కిలో వెండి ధర రూ.89,700 పలికింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్) లో గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ బంగారం తులం ధర ఫ్లాట్ గా రూ.76,893 పలికింది. సిల్వర్ కాంట్రాక్ట్ మార్చి డెలివరీ కిలో వెండి ధర రూ.28 పతనమై రూ.87,550 వద్ద స్థిర పడింది. నూతన సంవత్సరం సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్లకు బుధవారం సెలవు అని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు.

## అత్తింటి వారితో వివాదం.. పోలీస్ స్టేషన్ వద్ద నిప్పంటించుకున్న వ్యక్తి



**లక్నో:** అత్తింటి వారితో వివాదం నేపథ్యంలో ఒక వ్యక్తిపై పలు కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు తనను వేధిస్తున్నారని అతడు ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ వద్ద నిప్పంటించుకున్నాడు. వెంటనే స్పందించిన పోలీసులు మంటలను అర్పివేశారు. తీవ్రంగా కాలిన గాయాలైన అతడ్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నై సరై ప్రాంతానికి చెందిన గల్ఫామ్‌కు భార్యతో విభేదాలున్నాయి. దీంతో ఆమె తన పుట్టింట్లో నివసిస్తున్నది. డిసెంబర్ 30న అతడు తన అత్తవారింటికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో బావ భార్య ఆ వ్యక్తిపై వేధింపుల కేసు పెట్టింది.కాగా, అత్తింటి వారితో వివాదం నేపథ్యంలో పలు కేసులున్న గల్ఫామ్, బుధవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. ఇది గమనించిన పోలీసులు పరుగున అతడి వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. తీవ్రంగా కాలిన గాయాలైన అతడ్ని తొలుత జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బరేలీలోని ఆసుపత్రికి తరలించారు.మరోవైపు అత్తమామలు తనను బంధించారని, మొబైల్ ఫోన్, డబ్బు, ఈ-ఆటోను లాక్కున్నారని గల్ఫామ్ ఆరోపించాడు. తనపై పలు కేసులు నమోదు చేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్, సిటీ సర్కిల్ ఆఫీసర్‌తోపాటు స్థానిక ఎమ్మెల్యే తనను వేధిస్తున్నారని అతడు వాపోయాడు. కాగా, ఆ యువకుడు నిప్పంటించుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## అమెరికాలో నూతన సంవత్సర వేడుకలపై ఉగ్ర దాడి కలకలం.. పది మంది మృతి



**అమెరికా:** యావత్ ప్రపంచం కొత్త సంవత్సర వేడుకల్లో మునిగి తేలుతుంటే అగ్ర రాజ్యం అమెరికాలో ఉగ్రదాడి కలకలం రేపింది. అమెరికాలోని లుసియానా రాష్ట్రం న్యూ ఓర్లియాన్స్‌లో బుధవారం తెల్లవారుజామున 3.15 గంటలకు ఉగ్రదాడి జరిగింది. వైట్ పికప్ ట్రక్‌లో వెళుతున్న వ్యక్తి బ్యారికేడ్ల మీదుగా దూసుకెళ్లాడు. నూతన సంవత్సర వేడుకలు జరుపుతున్న బౌర్బన్ స్ట్రీట్‌లో భారీగా గుమిగూడిన ప్రజల మీదుగా ట్రక్ నడిపించాడు. దీంతో పది మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయని న్యూ ఓర్లియాన్స్, ఫెడరల్ పోలీసు అధికారులు తెలిపారు.నిందితుడు శరవేగంతో ట్రక్ నడుపుతూ వెళ్లాడని, ప్రజలపై కాల్పులు జరిపాడని పోలీసులు తెలిపారు. తనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారికి రైఫిల్ తో కాల్చి చంపాడని చెప్పారు. ఈ ఘటనను న్యూ ఓర్లియాన్స్ మేయర్ లాటోయా కాంట్రెల్ 'ఉగ్రవాద దాడి' అని చెప్పారు. దీనిపై ఎఫ్‌బీఐ పోలీసులు దర్యాప్తు చేపట్టనున్నారు. నిందితుడ్ని పట్టుకునేందుకు కమాండ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ దాడిలో గాయపడిన 30 మంది క్షతగాత్రులను సమీప దవాఖానలకు తరలించామని న్యూ ఓర్లియన్స్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ తెలిపింది.

## యువత స్వశక్తితో ఎదగాలి : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట :** నాణ్యమైన కంపెనీ మందులు రైతులకు అమ్మి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక జనగాం క్రాస్ రోడ్ గాంధీనగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వీరాంజనేయ ట్రేడర్స్ సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ షాపును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు యూరియా, డీఏపీ బస్తాలు నాణ్యమైనవి అందజేసి వారి అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో షాప్ నిర్వాహకులు ధరావత్ సురేష్, 13వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు షేక్ రఫీ, వార్డు ఉపాధ్యక్షుడు బి.జానీ నాయక్, శైలేంద్ర చారి, వేణు గౌడ్, బాలెంల ఉప్పలయ్య, వెంకన్న, జక్కలి సైదులు, కనకయ్య, నరసింహ, కే. శ్రీనివాస్, లింగ నాయక్, రవి, రాము, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మిలీనియం టవర్లలోనే టీసీఎస్ క్యాంపస్



**విశాఖ :**విశాఖ ఐటీకి ఊపు తెచ్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుందని సమాచారం.విశాఖ ఐటీకి ఊపు తెచ్చేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుందని సమాచారం. విశాఖ ఐటీ సెజ్ లో ఉన్న మిలీనియం టవర్లను ఐటీ కంపెనీలకు ఇవ్వడానికి వేగంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2019కు ముందు ఈ టవర్లలో ఐటీ కంపెనీలు ఉన్నా, ఆ తర్వాత వేరే చోటకు తరలిపోయాయి. ఇక ప్రస్తుతం ఈ భవనంలో కొన్ని అంతస్థులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ టవర్లను టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్)కు లీజుకిచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.విశాఖలో పది వేల మందికి ఉద్యోగాలిచ్చేలా టీసీఎస్ కంపెనీ ఏర్పాటు చేస్తామని రెండు నెలల క్రితం ఆ సంస్థ చైర్మన్ చంద్రశేఖరన్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే సొంత భవనం నిర్మించుకునే లోగా అనువైన భవనం ఉంటే తాత్కాలిక క్యాంపస్ తెరుస్తామని ఆ సంస్థ తెలిపింది. దేశంలో అతి పెద్ద ఐటీ సంస్థ టీసీఎస్ విశాఖలో అడుగుపెడితే ఆ తర్వాత మరిన్ని కంపెనీలు వచ్చే అవకాశం ఉందనే ఆలోచనతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.రుషికొండ హిల్ నెంబర్ 3లో ఉన్న ఐటీ సెజ్ లో మిలీనియం టవర్లు ఉన్నాయి. వీటిని పూర్తిగా ఐటీ కంపెనీలకు కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ ప్రాంతం ప్రత్యేక ఆర్థిక మండలి పరిధిలో ఉన్నందున ఐటీ కంపెనీలు ప్రారంభించే వారు వెనక్కి తగ్గుతున్నారని సమాచారం. తమకు స్పెషల్ ఎకనామిక్ జోన్ తో సంబంధం లేని భవనాలే కేటాయించాలని ఐటీ కంపెనీలు కోరుతుండటంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే దిశగా ప్రయత్నాలు చేస్తోంది.విశాఖకు టీసీఎస్ తోపాటు చాలా కొత్త ఐటీ కంపెనీలు వస్తున్నందున వాటికి తగిన సౌకర్యాలు ఉన్న మిలీనియం టవర్లను కేటాయించేందుకు అనువుగా స్పెషల్ ఎకనామిక్ జోన్ పరిధి నుంచి రుషికొండ హిల్-3ని తప్పించాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం రుషికొండ హిల్ నెంబర్ 3పై రెండు టవర్లు ఉన్నాయి. 2014-2019 మధ్య నిర్మించిన ఈ టవర్లలో ఒకదాంట్లో కాండ్యుయెంట్ కంపెనీకి కేటాయించారు. మొత్తం పది అంతస్థులు ఉన్న ఈ టవర్ లో నాలుగు అంతస్థుల్లో కాండ్యుయెంట్ కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. మిగిలిన ఆరు అంతస్థులు ఖాళీగా ఉన్నాయి. అదేవిధంగా మరో టవర్ నిర్మాణం పూర్తయినా ఏ కంపెనీకి కేటాయించలేదు. దీంతో ఈ రెండు టవర్లలో అందుబాటులో ఉన్న స్పేస్ ను ఐటీ కంపెనీలకు ఇవ్వాలంటే ప్రతిబంధకంగా ఉన్న సెజ్ పరిధి నుంచి డీ నోటిఫై చేయాల్సివుంది. ఈ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుండటంతో ఉత్తరాంధ్ర యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కనిపిస్తున్నాయంటున్నారు.


# మాజీ మంత్రి కొడాలి నాని అనుచరుడు కాళీకి రిమాండ్



**అమరావతి:**మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రధాన అనుచరుడు, టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుపై హత్యాయత్నం కేసులో ఏ1 మెరుగుమాల కాళీకి కోర్టు రిమాండ్ విధించింది.మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కొడాలి నాని ప్రధాన అనుచరుడు, టీడీపీ నేత రావి వెంకటేశ్వరరావుపై హత్యాయత్నం కేసులో ఏ1 మెరుగుమాల కాళీకి కోర్టు రిమాండ్ విధించింది. అస్సాంలో తలదాచుకున్న కొడాలి ముఖ్య అనుచరుడు మెరుగుమాల కాళీని మంగళవారం అరెస్టు చేయగా, బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

క్రిష్ణా జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న కాళీ గత కొంత కాలంగా పరారీలో ఉన్నాడు. టీడీపీ నేత రావిపై హత్యాయత్నం కేసులో ఆయన సహచరులు 13 మందిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు వారిచ్చిన సమాచారంతో అస్సాంలో చేపల వ్యాపారం చేస్తున్న కాళీని గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నిందితుడిని గుడివాడ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, ఈ నెల 10 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయాధికారి తీర్పునిచ్చారు. దీంతో నిందితుడు కాళీని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు.వైసీపీ అధికారంలో ఉండగా, 2022 డిసంబర్ 25న గుడివాడలో టీడీపీ కార్యాలయం, రావి వెంకటేశ్వరరావుపై పెట్రోల్ బాంబులతో దాడి జరిగింది. ఇందులో కాళీ ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనపై అప్పట్లోనే కేసు నమోదైనా, అప్పటి మంత్రి కొడాలి ప్రమేయంతో పోలీసులు ముందుకు వెళ్లలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసు బూజు దులిపిన పోలీసులు 13 మంది నిందితులను అరెస్టు చేశారు. వీరంతా వైసీపీ కార్యకర్తలేనని గుర్తించారు. పోలీసులు తన కోసం వేటాడుతున్నారని గుర్తించిన ప్రధాన నిందితుడు కాళీ, గుడివాడ నుంచి పారిపోయి అస్సాంలో తలదాచుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న గుడివాడ పోలీసులు అక్కడ చేపల మార్కెట్లో చేపల వ్యాపారం చేస్తున్న కాళీని అరెస్టు చేశారు.

# ట్రంప్ నకు ఎదురుదెబ్బ.. భారీ పరిహారం చెల్లించాల్సిందేనన్న కోర్టు



**అమెరికా:** అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారొల్ పై ట్రంప్ లైంగిక వేధింపులకు గురి చేశారన్న ఆరోపణ అప్పట్లో పెను సంచలనంగా మారింది.అగ్ర రాజ్యమని ఊరికే అనరు. మరికొద్ది వారాల్లో అమెరికాకు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఎంత పవర్ ఫుల్ అన్న విషయం తెలిసిందే. అలాంటి వ్యక్తి తప్పు చేసినట్లు రుజువైతే.. దానికి శిక్షను విధించేందుకు అక్కడి కోర్టులు వెనుకాడవన్న విషయం తాజా ఉదంతం స్పష్టం చేస్తుంది. అదే వేరే దేశాల్లో అయితే పరిస్థితి ఎలా ఉంటుందన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదుగా. ఇంతకూ ఏం జరిగిందంటే..అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కారొల్ పై ట్రంప్ లైంగిక వేధింపులకు గురి చేశారన్న ఆరోపణ అప్పట్లో పెను సంచలనంగా మారింది. ట్రంప్ తనపై లైంగిక దాడి చేశారంటూ ఆమె ఆరోపణలు చేశారు. ఇదంతా 1990ల్లో జరిగినట్లుగా ఆమె వెల్లడించటం పెను సంచలనానికి కారణమైంది. ఈ ఆరోపణలపై జరిగిన న్యాయపోరాటంలో న్యూయార్క్ లోని ఫెడరల్ కోర్టు గతంలో తీర్పును ఇచ్చింది.తనపై అత్యాచారం జరిగిందన్న ఆమె ఆరోపణలతో జ్యూరీ ఏకీభవించలేదు. అయితే.. ఆమెపై లైంగిక వేధింపులకు ట్రంప్ బాధ్యుడేనని మాత్రం కోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ కేసులో ఆమెకు ట్రంప్ 5 మిలియన్ డాలర్ల ( మన రూపాయిల్లో చెప్పాలంటే దగ్గర దగ్గర రూ41 కోట్లుగా చెప్పొచ్చు) పరిహారం చెల్లించాలని న్యూయార్క్ కోర్టు ఆదేశాల్ని ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సమర్థించింది. దీంతో.. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టటానికి కాస్త ముందుగా ట్రంప్ నకు తగిలిన ఎదురుదెబ్బగా దీన్ని చెప్పాలి.ఇదిలా ఉండగా కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ దేశ ప్రజలను ఉద్దేశిస్తూ విడుదల చేసిన వీడియో అందరిని ఆకర్షిస్తోంది. తమ దేశానికి శాంతిని బహుమతిగా ఎవరూ ఇవ్వలేరన్న ఆయన.. అమెకాకు కాబోయే అధ్యక్షుడు ట్రంప్ మాత్రం తమవైపే ఉన్నట్లుగా పేర్కొన్నారు. శాంతిని బహుమతిగా ఎవరూ ఇవ్వలేరని తమకు తెలుసన్న ఆయన.. 34 నెలలుగా రష్యా చేస్తున్న దురాక్రమణను అడ్డుకోవటంలో అమెరికా తమవైపే ఉన్నట్లు తాను బలంగా విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.రష్యా అధ్యక్షుడు పుతిన్ దూకుడును ట్రంప్ అపుతారనటంలో తమకు ఎలాంటి సందేహం లేదన్న ఆయన ఇరుపక్షాలను శాంతపర్చటానికి ఇది వీధి గొడవ కాదన్న జెలెన్ స్కీ.. 'ఈ రోజు రష్యా మీకు షేక్ హ్యాండ్ ఇస్తే రేపు చంపదన్న గ్యారెంటీ లేదు. రష్యన్లకు స్వేచ్ఛ స్వేచ్ఛగా ఉండేవారంటే భయం. కొత్త సంవత్సరంలో ఉక్రెయిన్ ను బలంగా ఉంచటానికి అందరం కలిసి పోరాడాలి' అని పేర్కొన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడి వ్యాఖ్యలకు ట్రంప్ ఏ రీతిలో రియాక్టు అవుతారన్నది ఆసక్తికరంగా మారింది.

# జనం కోసం కాదు.. మన కోసం-2025



**హైదరాబాద్:**వాళ్లేదో అనుకుంటారు.. వీళ్లేదో అనుకుంటారు.- ఇదీ నేటి తరం, యువతరం ఆలోచిస్తున్న వ్యవహారం. ఎవరికోసమో మన జీవితాలను మనం జీవించేస్తున్నాం.. వాళ్లేదో అనుకుంటారు.. వీళ్లేదో అనుకుంటారు..- ఇదీ నేటి తరం, యువతరం ఆలోచిస్తున్న వ్యవహారం. ఎవరికోసమో మన జీవితాలను మనం జీవించేస్తున్నాం.. వారెవరో ఏదో అనుకుంటారనో.. వీళ్లెవరో ఏదో అనుకుంటారనో.. మన దైనందిన జీవితాల ను సూత్రంలేని గాలిపటంలా తయారు చేసుకుంటున్నాం. వితం అంటే ఏమనుకుంటున్నావ్?అంటే.. వెంకటచలం ఒక మాటంటారు.మళ్లీ తిరిగి రానిది అని! అక్షరాలా నిజం. మరు జన్మ ఉన్నదో లేదో.. అన్నట్టు.. ఉన్నా కూడా మనం మనలాగే పుడతామనే ఖాయం ఏమీ లేదు. సో.. మన కోసం.. మనం జాగ్రత్త పడాల్సిన తరుణం కొత్త సంవత్సరమే! వైసీపీ నుంచి వలసలు.. కూటమిలో కుంపట్లు భావోద్వేగాల అదుపు! ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఓ నివేదిక వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా గుండెపోటుతో మరణిస్తున్నవారిలో ఎక్కువ మంది భావోద్వేగాలను అదుపు చేసుకోలేక పోతుండడం వల్లే సంభవిస్తున్నాయని తేల్చి చెప్పింది. రుగ్మతలను దాచుకోవడం.. ఆరో గ్యం పట్ల అశ్రద్ధ. పక్కవారి కోసం.. మనం కొత్త అలవాట్ల దారి పట్టడం వంటివి భావోద్వేగాలపై ప్రభావం చూపుతున్నాయని స్పష్టం చేసింది. ఈ ఒత్తిళ్లు.. సరికాదని తేల్చి చెప్పింది. భావోద్వేగాలకు లోనుకాకుండా ఉండడమే ప్రధానమని స్పష్టం చేసింది. అంతేకాదు.. సమస్యలు చిక్కుకున్నప్పుడు.. మనసులో ఉన్న బాధను మానుతో అయినా చెప్పుకోవడమే బెటర్ అన్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన ఉత్తమ సలహా! ఇదో లొట్టపీసు కేసు: కేటీఆర్ ఆర్థిక చిక్కులు.. భవిష్యత్తును బంగారు మయంగా ఊహించుకోవడం ప్రతి ఒక్కరికీ పెద్ద చిక్కేంకాదు. కానీ, ఆ ఊహలను సాకారం చేసుకునే ఓర్పు, నేర్పు, ప్రణాళికలే కనిపించడం లేదు. ఖరీదైన బంగ్లాలు.. కార్లు కొనేసి.. అప్పులు చేసేసి స్నేహితుల మెప్పుకోసమే.. కుటుంబంలోని సాటివారి స్థాయితోనో.. పోల్చుకుని పరుగులు పెట్టడం సరికాదని. .దేశంలోని ఆర్థిక నిపుణులు కొన్నాళ్లుగా చెబుతూనే ఉన్నాయి. 2024లో క్రెడిట్ కార్డులు వాడేసిన వారు 12 కోట్ల మంది ఉండగా.. వీటిలో 11 కోట్ల మంది క్రెడిట్ కార్డులపై వాడుకున్న సొమ్ముకు రెట్టింపు జరిమానాలు చెల్లించారట. ఇది ఆర్బీఐ లెక్క! సో.. మనల్ని మనం కంట్రోల్ చేసుకుంటే.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల కు శుభాకాంక్షలు వెల్లువ కొత్వాల ను అభినందించిన నియోజకవర్గం ప్రజలు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 01** :నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కు కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు, రైతులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహానికి కాంగ్రెస్ శ్రేణులు, రైతులు, ప్రజలు చేరుకొని, ఆయనను౯ శాలువా, బొకేలతో సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తానూ నిత్యం కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో వుంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతన సంవ త్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ వర్గాల ప్రజలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 01** :కొత్తగూడెం ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్య క్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్య క్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలి యజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 01:**కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాల యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆల యంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్వి రామంగా కొనసాగిస్తున్న సభ్యులు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం కొదుమూరి శ్రీనివాస్,పల్లపోతు.సాయి, అనూప్ ఖండేల్ వాల్, కేతేపల్లి అరుణ్ కిషోర్, నుకల ప్రవీణ్, ఉప్పల శ్రీనివాస్, జయప్రకాష్,బొబ్బాల. వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామికి ఘనంగా పుష్పయాగం

**భక్తులచే పుష్పాభిషేకం.. అన్న ప్రసాద వితరణ**



**కోరుట్ల , జనవరి 01:**పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతీ దేవాలయంలో బుధవారం పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాది మొదటి రోజును పురస్కరించుకుని ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ గారి వైదిక నిర్వహణలో స్వామి వారి మూలవిరాట్టుకు పంచామృతాలు నిర్వహించిన అనంతరం పుష్పయాగం నిర్వహించారు. లక్ష పుష్పార్చన శాశ్వత దాతలు చింత లక్ష్మీనారాయణ –లావణ్య, డా. బుడిగె గంగా సుమన్ – అర్చన దంపతులు వ్యవహారించారు.ఈ సందర్భంగా రాము శర్మ మాట్లాడుతూ మండల దీక్ష కాలంలో అయ్యప్ప స్వామికి పుష్పయాగం చేయడం వల్ల పట్టణ ప్రజలకు శుభాలు చేకూరుతాయని అన్నారు.విచ్చేసిన భక్తులకు లక్ష పుష్పార్చన శాశ్వత అన్నదాతలు ముక్కెర చంద్రశేఖర్ – లత, దండికె వెంకటేష్ –భావన దంపతులు అన్న ప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షులు చిద్రాల నారాయణ గురుస్వామి, అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు గడ్డం మధు, జక్కుల ప్రసాద్ అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, వాన్కార్ రాజు, కల్లూరి సాయి,అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 01:**కోరుట్ల పట్టణానికి చెందిన లక్కాకుల సద్గురు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి లక్కాకుల సద్గురు వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు అనంతరం పట్టణానికి చెందిన న్యాయవాది సుతార్ శ్రీనివాస్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృవాహానికి వెళ్లి ఆయనను వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ పరామర్శలో జువాడి కృష్ణారావుతోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం అన్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆడెపు మధు పుప్పాల నాగరాజు రాఘవులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రివర్యులు గౌ శ్రీ వనమా వెంకటేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నా

**బి ఆర్ ఎస్ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 01** :లక్ష్మీదేవి పల్లి మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా,ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, బిఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తుంపిరి వరప్రసాద్

## లక్ష్మిదేవిపల్లి మండలలక్ష్మి దేవిపల్లిలోని తన స్వగృహంలో

**పూణ .శ్రీనివాస్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 01** :లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు ఎండి గౌస్ పాఎండి ఎండి అఫ్సర్ ఖాన్, ఎండి. అయుబ్ ఖాన్, కాంగ్రెస్ ఎస్టి సెల్ నాయకులు తాటి.తిరుమలేష్,
కుంజ.సూరిబాబు, కోరెం.వేణు కు మార్, దళిత హక్కుల నాయకులు అంతడపుల.కృష్ణ,బిసి నాయకులు పసుపులేటి.జగ్గయ్య, తదితరులు.


## డిఎస్పీ అడ్లూరి రాములు ను ఘనంగా సన్మానించిన డా. పేట భాస్కర్



**కోరుట్ల , జనవరి 01:**మెట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అనంతరం ఘనంగా సన్మాని ంచారు. బుధవారం డిఎస్పీ కార్యాలయంలో ప్రజాసంఘాల జేఏసీ నాయకులతో డిఎస్పీ ని కలిసిన పేట భాస్కర్ మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో డిసెంబర్ 31 న ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యువత ను ప్రజలను సమన్వయం చేయడం లో డిఎస్పీ అడ్లూరి రాములు ఆద్వర్యంలో వారి అధికారులు పోలీసు బృందాల కృషి అభినందనీయమని పేట భాస్కర్ కొనియాడారు.
డిఎస్పీ ని సన్మానించిన వారిలో మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బందారి శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వేములవాడ బ్రహ్మం,శనిగారపు రాజేష్ లు వున్నారు.

## 2025లో విమానం ఎక్కి 2024లో దిగాడు.. ఎలా సాధ్యం అంటే!

**హైదరాబాద్:**ఇలాంటివి టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ సినిమాలో చూస్తూ ఉంటాం కాల గమనంలో 2024 సంవత్సరం కలిసి పోయింది. వెళ్లి పోయిన కాలం తిరిగి రాదు అంటారు. కానీ కొందరు మాత్రం 2025 సంవత్సరంలో అడుగు పెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుని కొన్ని గంటల తర్వాత తిరిగి 2024 సంవత్సరంకు వెళ్లారు. కొన్ని గంటల తర్వాత వారు తిరిగి 2025 సంవత్సరంలో అడుగు పెట్టారు. కొన్ని గంటల వ్యవధిలో వారు 2025లో అడుగు పెట్టారు, ఆ తర్వాత తిరిగి 2024కి వెళ్లారు, ఆ వెంటనే 2025కి చేరుకున్నారు. ఇలాంటివి టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ సినిమాలో చూస్తూ ఉంటాం. కానీ నిజ జీవితంలో ఇది జరిగింది. ఏకంగా ముందు సంవత్సరంకు వెళ్లిన ఘనత వారికి దక్కింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. హాంకాంగ్‌లో ఒక విమానం 2025 జనవరి 1 అర్ధరాత్రి 12 గంటల 38 నిమిషాలకు లాస్ ఏంజిలిస్ కి ప్రయాణం అయ్యారు. హాంకాంగ్ విమానాశ్రయంలో వారు కొత్త సంవత్సరంకు స్వాగతం పలికారు. ఎయిర్ పోర్ట్‌లో బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడంతో పాటు, కొందరు ఎయిర్ పోర్ట్‌లో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని కేక్‌లు కట్ చేశారు. న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టిన 38 నిమిషాల తర్వాత హాంకాంగ్ నుంచి విమానం టేకాఫ్ అయ్యింది. లాస్ ఎంజిలిస్ కి కొన్ని గంటల తర్వాత ల్యాండ్ అయ్యారు.ఆ విమానంలో ప్రయాణించిన వారు అంతా లాస్ ఎంజిలిస్‌లో ల్యాండ్ అయ్యేప్పటికి అక్కడ సమయం రాత్రి 8 గంటలు అయ్యింది. జనవరి 1వ తారీకు రాత్రి 8 గంటలు కాకుండా, 2024 డిసెంబర్ 31వ తారీకు రాత్రి 8 గంటలు అయ్యింది. అక్కడ ల్యాండ్ అయిన నాలుగు గంటల తర్వాత మరోసారి ఆ విమానంలో ప్రయాణించిన వారు కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. టైమ్ జోన్‌లు వేరు వేరుగా ఉండటం వల్ల ఒక్కో దేశంలో ఒక్కో సమయంకు కొత్త సంవత్సరం వస్తుంది అనే విషయం తెల్సిందే. కాలానికి ఎదురు వెళ్లడంతో ఆ విమాన ప్రయాణికులు రెండు దేశాల్లో రెండు సార్లు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఇలాంటివి ప్రతి ఏడాది జరుగుతూనే ఉంటాయి. అయితే సోషల్ మీడియాలో ఈసారి ప్రముఖంగా ఈ విషయం గురించి చర్చ జరుగుతూ వైరల్ అవుతోంది. హాంకాంగ్‌కి లాస్ ఎంజిలిస్‌కి మధ్య టైం వ్యత్యాసం 16 గంటలు ఉంది. అంటే లాస్ ఎంజిలిస్ కంటే 16 గంటల ముందు హాంకాంగ్‌లో న్యూ ఇయర్ వచ్చింది. హాంకాంగ్‌లో కొత్త సంవత్సర వేడుక జరుపుకున్న వారు విమానంలో లాస్ ఏంజిలిస్ కి వెళ్లి మళ్లీ కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఇది అరుదైన విషయం, ఆ ప్రయాణికులు అరుదైన ఘనత సొంతం చేసుకున్నారు.



## పురందేశ్వరికి కేంద్ర మంత్రి పదవి? ఏపీ బీజేపీకి కొత్త చీఫ్

**హైదరాబాద్:**త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, జాతీయ కార్యవర్గంతోపాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులు వస్తారనే టాక్ నడుస్తోంది.ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కేంద్ర మంత్రి కానున్నారా? ఆమె స్థానంలో పార్టీకి కొత్త చీఫ్ వస్తున్నారా? అంటే కమలనాథులు ఔననే అంటున్నారు. త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, జాతీయ కార్యవర్గంతోపాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులు వస్తారనే టాక్ నడుస్తోంది.ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి వ్యవహరస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలోనే రాష్ట్ర బీజేపీ కూటమి కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. అంతకుముందు ప్రభుత్వంపై వెన్నుచూపని పోరాటం చేసిన పురందేశ్వరి.. బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లను గెలుచుకున్నారు. పోటీ చేసిన స్థానాల్లో రెండు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో మాత్రమే బీజేపీ ఓడిపోయింది. ఇక ఎన్నికలు అయిన అనంతరం పురందేశ్వరికి కేంద్ర మంత్రి వర్గంలో చోటిస్తారని భావించారు. కానీ, అధిష్టానం అనూహ్యంగా నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మను కేంద్ర సహాయ మంత్రిగా చాన్స్ ఇచ్చింది. ఇక సంక్రాంతి తర్వాత జరిగే విస్తరణలో పురందేశ్వరికి మంత్ర యోగం పట్టనుందని అంటున్నారు. సంక్రాంతి తర్వాత బీజేపీ జాతీయ కార్యవర్గం ఏర్పాటుకానుంది. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా కేంద్ర మంత్రవర్గంలో చేరడంతో పార్టీకి నూతన అధ్యక్షుడిని నియమించాల్సివుంది. అదేవిధంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా కేంద్ర మంత్రివర్గంలో ఉండటంతో ఆ రాష్ట్రానికి కొత్తగా అధ్యక్షుడిని నియమిస్తారని చాలా కాలంగా ప్రచారం ఉంది. అదేవిధంగా ఏపీకి కొత్త అధ్యక్షుడిని నియమించి పురందేశ్వరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకుంటారని చెబుతున్నారు.ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం పలువురి పేర్లు పరిశీలిస్తోందని చెబుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, అదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పార్టీ సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. సుజనా చౌదరి 2014-18 వరకు మోదీ మంత్రివర్గంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరారు. అదేవిధంగా అదోని ఎమ్మెల్యే పార్థసారథి ప్రస్తుతం పార్టీ వాయిస్ ను బలంగా వినిపించడంలో ముందున్నారు. మరోనేత మాజీ ఎమ్మెల్సీ పీవీఎస్ మాధవ్ తొలి నుంచి పార్టీనే నమ్ముకుని ఉన్నారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడే నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఇదేకోవలో సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ కు ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు ఉన్నాయి. అయితే రఘురామ్ తప్పించి మిగిలిన ముగ్గురి మధ్య ఎక్కువ పోటీ ఉందని అంటున్నారు. మరోవైపు కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి రాష్ట్ర క్యాబినెట్ పదవిని ఆశించారు. అందువల్ల ఆయనకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తోంది. అయితే ఆయన పార్టీ బాధ్యతలు తీసుకోడానికి సిద్ధపడతారా? అన్నది సందేహస్పదంగా మారింది. మిగిలిన ఇద్దరిలో పార్థసారథి లేక మాధవ్ ల్లో ఎవరో ఒకరు పార్టీ కొత్త అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని సమాచారం.



## 70 గంటలు పని చేస్తే పెళ్లాం పారిపోతుంది!- గౌతమ్ అదానీ

**హైదరాబాద్:**వర్క్-లైఫ్ బ్యాలెన్స్ డిబేట్‌పై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.వర్క్-లైఫ్ బ్యాలెన్స్ డిబేట్‌పై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఒకరు తమకు నచ్చిన పనులను చేసినప్పుడు సమతుల్యత సాధ్యమని, అలా కాకుండా గంటల తరబడి ఆఫీసుల్లోనే ఉండిపోతే పెళ్లాం పారిపోతుందని అదానీ వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు వేగంగా యువతరంలోకి దూసుకెళ్లాయి. ప్రతి ఒక్కరూ చివరికి వెళ్లిపోవాల్సిందేనని తెలిసాక.. జీవితం సరళంగా మారుతుందని కూడా ఆయన వేదాంతం వల్లించారు.ఐఏఎన్ఎస్ తో మాట్లాడిన అదానీ ... ఒకరి ఆలోచనలను ఇతరులపై రుద్దకూడదని కూడా సూచించారు. చేసే పనిని, వ్యక్తిగత జీవితాన్ని ఒక్కొక్కరూ ఒక్కోలా బ్యాలెన్స్ చేసుకుంటారని అన్నారు. ఎవరైనా కుటుంబంతో నాలుగు గంటలు గడిపి ఆనందాన్ని పొందొచ్చు..లేదా ఎనిమిది గంటలు గడిపి ఆనందిస్తే అది వారి బ్యాలెన్సింగ్ ప్లాన్. కానీ



వారానికి 70 గంటలు పనిలోనే గడిపినట్లయితే, బీవీ భాగ్ జాయేగీ (భార్య పారిపోతుంది) అని వ్యాఖ్యానించారు.తమకు నచ్చిన వారి ఆనందంలోనే తమ ఆనందం ఉంటుందని కూడా అదానీ వ్యాఖ్యానించారు. మీకు నచ్చిన పనులు చేస్తే మీ ఉద్యోగం-జీవితం సమతుల్యంగా ఉంటుంది.. మాకు కుటుంబం లేదా పని.. దీని కంటే వేరే ప్రపంచం లేదు. మా పిల్లలు కూడా దానిని మాత్రమే గమనిస్తారని అన్నారు. ఎవరూ శాశ్వతంగా ఇక్కడకు రారు. దీనిని అర్థం చేసుకుంటే జీవితం సాదాసీదాగా మారుతుంది అని గౌతమ్ అదానీ వ్యాఖ్యానించారు.భారతదేశం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడేందుకు వీలుగా నేటితరం వారానికి 70 గంటల పని కోసం ముందుకు రావాలని గతంలో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి వ్యాఖ్యానించారు. దీనిపై చాలా విమర్శలు వెల్లువెత్తగా, ఇప్పుడు గౌతమ్ అదానీ కూడా విమర్శించిన వారి జాబితాలో చేరారు.800 మిలియన్ల భారతీయులు పేదరికంలో ఉన్నారు.

## ఇరుముడితో శబరిమలకు
# బయలుదేరిన అయ్యప్పలు



**మద్దూరు, (జనవరి 01) :** మద్దూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం పాత బస్టాండ్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయములో పూజలు చేసి శబరిమలకు బయలుదేరారు. బయలుదేరిన స్వాములలో గురుస్వాములు మరియు కన్య స్వాములు కూడా ఉన్నారు.

# మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**మందమర్రి:-**పట్టణ ప్రెస్ క్లబ్ లో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్ల సంజీవ్, కడారి శ్రీధర్ లు కేక్ కట్ చేసి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, అందరికీ మంచి జరగాలని, అందరి కోరికలు,
ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రెస్ క్లబ్ నిరంతరం పాత్రికేయుల హక్కుల కోసం పోరాడుతుందని, పా్ర తికేయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. నూతన సం వత్సర వేడుకల సందర్భంగా పలువురు పాత్రికేయులు పలు సూచనలు చేశారు. ఈ కాం ్యక్ర మంలో పాత్రికేయులు, సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగూడూరు మండల కేంద్రంలో డీజేఎఫ్ కరపత్ర ఆవిష్కరణ జనవరి 10న కరీంనగర్ లో డీజేఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి

**డిజెఎఫ్ మండల అధ్యక్షులు కడియం రవివర్మ**



**అడ్డగూడూరు:-** : అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అడ్డగూడూరు మండల అధ్యక్షులు కడియం.రవివర్మ ఆధ్వర్యంలో జనవరి10న కరీంనగర్ లో జరిగే మహాసభ కరపత్రం ఆవిష్కరణ చేశారు.కడియం రవివర్మ మాట్లాడుతూ..ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్ట్ లేనని.అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటి తిప్పుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే దెయ్యంగా ఏర్పడిన ప్రగతిశీల పాత్రికేయ ఐక్య కూటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్) అని అన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ పనిచేసే చిన్న,పెద్ద పత్రికలతో పాటు యూట్యూబ్ న్యూస్ ఛానల్ డిజిటల్ వెబ్ మీడియాతో పాటు అన్ని రకాల మీడియాలో పనిచేసే అక్షర సైనికులు అందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆశయంతో డీ జే ఎఫ్ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కడెం రవివర్మ (తెలంగాణవార్త)పనుమటి సైదులు,( న్యూస్ ఇండియా) బాలెంల కళ్యాణి దుర్గయ్య (ప్రజా సాక్షి) చింత సుధాకర్ (ప్రజా జ్యోతి),బాలల పరశురాములు( సత్యనిష్ట) నిర్మాల సందీప్( ప్రజా కలం), నిర్మాల వెంకటేశ్వర్లు( ప్రజా వాయిస్),తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మండలం మరిపెడ యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్రవ్యాప్తంగా 2025లో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా సుఖ సంతోషాలతో ఉండాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు 2024లో అనేక మైనటువంటి ఆటంకాల మధ్య విద్యార్థులు విద్యను అభ్యసించేటువంటి సమయంలో అనేక సమస్యలతో కొట్టుమిట్టాలాడారు రాష్ట్ర వ్యాప్తంగా 2025లో ఎలాంటి సమస్యలు రాకుండా ఉండాలని వారు అన్నారు చదువు పట్ల నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధతో చదివితే ఏదైనా సాధ్యమవుతుందని ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు విద్యార్థులు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఎప్పటికీ అండదండగా మీకు అందుబాటులో ఉంటుందని సంఘం ప్రతిక్షణం మీ యోగక్షేమాల కోసమే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని వారు అన్నారు

# అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

**మద్దూరు, (జనవరి 01) :** 2025 నూతన సంవత్సరాన్ని పురస్క రించుకొని మద్దూరు మండల కేంద్రంతో పాటుగా అన్ని గ్రామాలలో గురువారం అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువకులు మరియు చిన్నారులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కేజీబీవీ విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**తేదీ, జనవరి 01, 2025, నిర్మల్:** జిల్లా కేంద్రంలో బుధవారం రోజున కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ విద్యార్థినులతో కలిసి ఉదయం పూట అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చ టిస్తూ, నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. వారి బాగోగులను అడిగి తెలుసు కున్నారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ముం దుకెళ్లాలని సూచించారు. విద్యా ర్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసు కురావాలని తెలిపారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ భరాస జిల్లా అధ్యక్షులు మలోత్ కవిత జన్మదిన వేడుకలు



**-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో, గుడిపూడి నవీన్ రావు సార్ఆధ్వర్యంలో.మహబూబాబాద్ మాజీ ఎంపీ భరాస జిల్లా అధ్యక్షులు మలోత్ కవిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన.మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు రామడుగు అచ్యుత్ రావు మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు గుగులోత్ వెంకన్న , మాజీ జడ్పిటిసి శారద రవీందర్ , మున్సిపల్ చైర్మన్ సింధూర రవి కుమార్ . బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్వప్న మల్టి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్. ఎన్. శశికాంత్ మరియు డాక్టర్. ఎన్. స్వప్న, నిర్మల్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు




**తేదీ, జనవరి, 01, 2025 నిర్మల్ :** పట్టణ మరియు నిర్మల్ జిల్లా పరిసరప్రాంత ప్రజలకునూతన సంవత్సర శుభాకాంక్షలతో డాక్టర్. ఎన్. శశికాంత్ డాక్టర్. ఎన్. స్వప్న చిన్న పిల్లల వైద్య నిపుణణాలు.అన్ని వసంతులతో కూడినస్వప్న మల్టి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్తూపం ఎదురుగా, డాక్టర్స్ లేన్, నిర్మల్అపాయింట్మెంట్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 8886806661, మరియు 9104104108 ,

# ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**:-రంగారెడ్డి :**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లపూర్ మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావం సంద ర్భంగా జెండా ఆవిష్కరణ చేశామని అన్నారు స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం , సోషలిజం అనే మూడు ఆశయాలు కోసం అందరికీ విద్య అందిచడం కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామన్నారు ఈ తరుణంలో ఎస్ఎఫ్ఐ విధ్యార్థి ఉద్యమంలో అనేక మంది ప్రాణాలు అర్పించారని అమరవీరుల స్ఫూర్తితో ఎస్ఎఫ్ఐ మరింత ముందుకు పోతుందని వారు అన్నారు అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ దేశంలో విద్యార్థులు సమస్యలు పై పోరాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్దూ,హర్షిత్, శివ,వేణు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుంటుబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**:-నెల్లికుదురు :**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామ లో అకాల మరణం చెందిన క్రి.శే,పిట్టల పార్వతమ్మ పార్థివ దేవనికి దండ వేసి,నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ.జెల్ల వెంకటేష్ ,పెరుమాండ్ల శంకర్ గౌడ్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్,పిట్టల. ఉప్పన్న, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పిడుగు రాము,పెరుమాండ్ల కిరణ్,ప్రదీప్,పిట్టల యోగి ,సింగారపు. సుధాకర్.రాజు, వెంటసోములు, యాకన్నా,శ్రీకాంత్,సాగర్,పిడుగు ఉప్పలయ్య,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మల్లంపల్లి పెరిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**:-పాలకుర్తి :**మల్లంపల్లి పెరిక సంఘం నూతన కమిటీని బుధవారం గ్రామంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చింతం సురేందర్, ఉపాధ్యక్షునిగా అత్తి సోమయ్య, కోశాధికారిగా శిరంశెట్టి మహేష్, కార్యవర్గ సభ్యులుగా కన్నె సంపత్, దొంగరి సోమేశ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సురేందర్ మాట్లాడుతూ.
పెరిక సామాజిక వర్గ అభ్యున్నతికి కృషి చేస్తానని, పెరికల ఐక్యత ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. రాజ్యాధికారమే ధ్యేయంగా పెరికెలు కృషి చేయాలని కోరారు. నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు చింతం రాజేశం, చింతం అశోక్ కుమార్, చింతం రమేష్, చింతం చిన్న సంపత్, శిరంశెట్టి వెంకన్న, శిరం శెట్టి యాకన్న, అరిగె యాకయ్య, చింతం మణి, శిరంశెట్టి సారయ్య, కొంద్ర అనిల్, శిరంశెట్టి కుమారస్వామి, అత్తి యాకన్న లు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**హైదరాబాద్:**శ్రీశైలం దేవస్థానం పరిధిలో రహదారి నిర్మాణ పనులు బుధవారం ప్రారంభం అయ్యాయి. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం శ్రీనివాసరావు సంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపి ఈ రహదారి పనులు ప్రారంభించారు. గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 30 అడుగుల రహదారిని ఇరు వైపులా 15 అడుగులు విస్తరించి మొత్తం 60 అడుగుల వెడల్పుతో ఈ రహదారి నిర్మిస్తున్నారు. ఈ రహదారి పనులు పూర్తికాగానే ఇరువైపులా ఫుట్పాత్లు నిర్మిస్తారు.వచ్చేనెలలో ప్రారంభమయ్యే మహా శివవరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్సవాలలో జరిగే రథోత్సవాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా 60 అడుగుల విస్తీర్ణంతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాగానే రహదారికి ఇరువైపులా సుందరీకరణ పనులు కూడా చేపడతారు. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమంలో స్వామివారి ఆలయ ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పీ చంద్రశేఖరశాస్త్రి, సహాయ ఇంజనీరు సీతారమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ.. తారక్క సహా 11 మంది లొంగుబాటు..



**మహారాష్ట్ర:**మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ భార్య విమల చంద్ర సిదాం అలియాస్ తారక్క.. మహారాష్ట్ర సీఎం ఎదుట బుధవారం లొంగిపోయారు. ప్రస్తుతం ఆమె మావోయిస్ట్ పార్టీ స్పెషల్ జోనరల్ కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మల్లోజుల కోటేశ్వర్ రావు, మల్లోజుల వేణుగోపాల్ అన్నదమ్ములు కాగా.. కోటేశ్వర్ రావు అలియాస్ కిషన్ జీ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పని చేశారు. ఆయన పశ్చిమ బెంగాల్లో జరిగిన ఎన్కౌంటర్లో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వేణుగోపాల్ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. తారక్క అలియాస్ విమల 1983లో పీపుల్స్ వార్లో చేరారు. ప్రస్తుతం ఆమెపై నాలుగు రాష్ట్రాల్లో 170కిపైగా కేసులు నమోదైనట్లుగా పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఆమె తలపై రూ.కోటి వరకు రివార్డు ఉన్నది.గడ్చిరోలిలో జరిగిన కార్యక్రమంలో తారక్క మరో 11 మంది మావోలతో కలిసి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా రూ.1.03కోట్ల రివార్డును సీఎం అందజేశారు. ఈ సందర్భంగా నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లో ధైర్య సాహసాలు ప్రదర్శించిన సీ-60 కమాండోలు, అధికారులను సైతం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులు ఇటీవల లొంగుబాటు నేపథ్యంలో త్వరలోనే మహారాష్ట్ర నక్సల్స్ నుంచి విముక్తి పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాలను పోలీసులు దాదాపుగా నిర్మూలించారన్నారు. ఉత్తర గడ్చిరోలి ప్రస్తుతం మావోయిస్టు కార్యకలాపాలకు దూరంగా ఉందని.. దక్షిణ గడ్చిరోలి త్వరలో నక్సల్స్ నుండి విముక్తి పొందుతుందన్నారు. గత సంవత్సరాల్లో చాలా మంది భయంకరమైన నక్సల్స్ను నిర్మూలించడంతో పాటు అరెస్టు చేసినట్లు సీఎం పేర్కొన్నారు. మావోయిస్టుల బూటకపు ఎన్కౌంటర్లను గ్రహించి.. నక్సల్స్ ఉద్యమానికి దూరమవుతున్నారన్నారు. రాజ్యాంగ సంస్థల ద్వారానే తమకు విశ్వసిస్తున్నారన్నారు.

# శ్రీశైలం దేవస్థానం వద్ద రంగారెడ్డి జిల్లా వాసి ఆత్మహత్యాయత్నం..!



**హైదరాబాద్:**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కర్రిపాడు గ్రామ వాసి యాలాల శ్వేత అనే మహిళ శ్రీశైల దేవస్థానం పరిధిలో ఆత్మహత్యాయత్నం చేసింది.
భర్త శ్రీనివాసరెడ్డితో ఘర్షణ పడి ఆత్మహత్య చేసుకోవాలని భావించిన శ్వేత 2024 డిసెంబర్ 31న శ్రీశైలం దేవస్థానానికి వచ్చింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## షెడ్యూల్ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులతో నూతన సంవత్సర వేడుకలు

**నూతన సంవత్సర వేడుక లో పాల్గొనే వివిధ పార్టీల నాయకులు**



**చిలుకూరు : జనవరి 01, :** షెడ్యూల్ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో వివిధ పార్టీల నాయకులతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గత సంవత్సర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భవిష్యత్ నిర్మాణానికి బాటలు వేసుకోవాలని, గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో ఈ సంవత్సరం ఆనందంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు గుండెపంగు వరకుమార్, వివిధ పార్టీల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు, అక్కినేపల్లి జానకి రామాచారి, తాళ్లూరి శ్రీనివాస్, వనపర్తి రామారావు, నాగటి చిన్న రాములు, మామిడి బసవరాజు, రెవిడాల ఆనందరావు, బత్తిని శంకర్, తాళ్లూరి పెద్ద మల్లయ్య,తాళ్లూరి వెంకటయ్య, అంజిరెడ్డి, అంబటి సత్యనారాయణ, షేక్ షంషుద్దీన్,మాతంగి ప్రసాద్,నెమ్మాది ప్రభు రెమిడాల నవీన్, ఇట్టిమల్ల మధు, నెమ్మది నాగరాజు,నెమ్మది మహేష్,నెమ్మది నరేష్, వంగూరి రమేష్, వంగూరి రాంబాబు, నెమ్మది రవి, కోట సాయి, రెమిడాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## భీమా కోరేగావ్ శౌర్య దివస్

### వీరవెల్లి గ్రామ బౌద్ధ సంఘం యూత్ ఆధ్వర్యంలో



**కౌటాల :జనవరి 01 :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని వీరవేల్లి గ్రామంలో భీమా కోరేగావ్ 206వ విజయ్ దివస్ ఘనంగా నిర్వహించారు.అనంతరం డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్లి విగ్రహానికి పూల మాలలు వేసి బుద్ధ వందన కార్యక్రమం నిర్వహించి,పంచశీల్ జెండా ఆవిష్కరించడం జరిగింది. మహర్ అమరవీరులైన త్యాగలను స్మరించుకుంటూ, భీమా కోరేగావ్ విజయోత్సవ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో వీరవేల్లి గ్రామ బౌద్ధ సంఘం మాజీ అధ్యక్షులు ఖుకుడ్కార్ ఉద్ధవ్, మాజీ ఉపాధ్యక్షులు నాందేవ్, బౌద్ధ సంఘం యూత్ అధ్యక్షులు చునార్ కార్ దిలీప్, ఉపాధ్యక్షులు సేంద్రి రాహుల్, చమన్, నెహ్రూ, ఆదర్శ్, పవన్, భీంరావ్, చరందాస్, మారుతి, రాజ్ కుమార్, మహిళా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తూట్టు మినీ ఫైనాన్స్ లిమిటెడ్ లో లక్కీడ్రా

**ఖమ్మం జనవరి 01, :**ఖమ్మం నగరం లోని ముత్తూట్టు మినీ ఫైనాన్స్ ఆఫీస్ నిర్వహించిన లక్కీ డ్రా లో సంస్థ వినియోగదారురాలైన ఖమ్మం కవిరాజ్ నగర్ కు చెందిన వై.సుగుణకుమారి బంగారు నాణేన్ని లక్కీ డ్రా లో గెలుచుకున్నారు వారికీ సంస్థ బ్రాంచ్ ఆర్ఎం పీ.నరేందర్ ఆధ్వర్యంలో అందించారు ఖమ్మం జిల్లాలోని పదమూడు కార్యాలయాల్లో నిర్వహించిన డ్రా ల్లో ఖమ్మం కవిరాజ్ నగర్ బ్రాంచ్ కి రావడం వలన బ్రాంచ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేసారు ఈ కార్యక్రమంలో సంస్థ బిఎం ఎం.పూర్ణ చంద్ర రావు కార్యాలయ సిబ్బంది జి.నరేష్,ఎస్ కే ఫిరోజ్ ,డి.శ్రీకాంత్,శిరీష,గోపి నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న దేశీదారు మద్యం పట్టివేత



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: జనవరి 01,**
: మహారాష్ట్ర నుండి అక్రమంగా తరలిస్తున్న దేశీదారు మద్యాన్ని మంగళవారం రాత్రి రెబ్బెన పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై చంద్ర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్నగర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా కాగజ్ నగర్ వైపు నుండి కారులో అక్రమంగా తరలిస్తున్న 18 దేశి దారు మద్యం కాటన్ లను పోలీసులు పట్టుకున్నారు. మార్కెట్లో దేశి దారు మద్యం బాటిల్స్ విలువ సుమారు రూ.61,200 విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు. మద్యాన్ని తరలిస్తున్న కారును సీజ్ చేసి, కాగజ్ నగర్ కు చెందిన రాజశేఖర్ గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన మండల కార్యాలయం ను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



**గుర్రంపోడు : డిసెంబర్ 01 :**గుర్రంపోడు మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డు లో గల ఎస్బిఐ బ్యాంక్ పైన నూతన మండల పార్టీ కార్యాలయంను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని,వచ్చే స్థానిక ఎలక్షన్లలో ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయి అని తెలిపారు.. మండల ప్రజలకు,కార్యకర్తలకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు వివిధ హెూదాలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు ఉద్యమ కారులు,మహిళా మణులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్ష – కార్యదర్శులు,గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట: 1 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు.అనంతరం నూతన సంవత్సరంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు.కోనాపురం భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు కీసరి శివ, ఉపాధ్యక్షులు పోతరాజు కొమ్మాలు, కోశాధికారి కొమ్మ రమేష్, కార్యదర్శి అన్నబోయిన నాగరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ:భవన నిర్మాణ సమయంలో కార్మికుల ప్రాణాలకు గ్యారెంటీ లేదని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, మరణించిన భవన నిర్మాణ కార్మికుడికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీసరి కృష్ణ, కీసరి బాబు, కీసరి సదయ్య, మడత రవి, పోతరాజు సదయ్య, పోతరాజు మల్లేష్, ఎండి రాజు, దొంగల మల్లయ్య, అన్నబోయిన సాంబయ్య, జన్ను రాజేష్, కన్నం కళ్యాణ్, జున్ను రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: విఠల్



**ఎల్బీనగర్, జనవరి 01** విద్యార్థులు చదువులతో పాటు క్రీడా రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని యొద్ద గోజుర్యు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ అధ్యక్షులు జి.విఠల్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట మారుతీనగర్ లో ఉన్న ఓక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కరాటే విద్యార్థులకు బెల్టు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిఒక్క విద్యార్థి విద్యతో పాటు క్రీడారంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యొద్ద గోజుర్యు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.రఘు కుమార్, ప్రతినిధులు బి.రవీందర్, పి.రాము, డి.రాము, కిరణ్, మహేష్ నాయక్, తీగల శ్రీనివాస్, బి.రాము, రాజశేఖర్, ఎం.శ్రీనివాస్, ఎస్.సతీష్, సంజు సింగ్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ





**వరంగల్ :జనవరి 1,** ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట సబ్ ఇనిస్పెక్టర్ జి. అరుణ్ ముఖ్య అతిథి గా పాల్గొని డ్రైవర్, కండక్టర్ మరియు గ్యారేజ్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. ముఖ్యంగా డ్రైవర్లు డ్యూటీ చేసే సమయంలో సెలఫోన్ మాట్లాడటం మంచిది కాదని మరియు రోడ్డు మీద చాలా వాహనాలు ఉంటాయి .వాటిని గమనించుకుంటూ ఎలాంటి ప్రమాదాలు జరగకుంట జాగ్రత్త వహించాలని కోరారు. డి ఎం గారు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నెల రోజుల పాటు జరిపి ఆర్టీసీ సిబ్బందికి ప్రమాదాలు జరగకుండా శిక్షణా ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్ ట్రాఫిక్ సూపర్ వైజర్లు డి ఎస్. నారాయణ మరియు ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ పై అదుపుతప్పి మృతి



**ఓదెల : జనవరి 1 :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో, తీగల రవికిరణ్ తండ్రి శంకర్ 30 సం,లు తెనుగు, కోరపల్లి గ్రామం, జమ్మికుంట మండలం, కరినగర్ జిల్లా, అతను కొలనూరు లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో క్లర్క్ గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ కొరపల్లి నుంచి కొలనుర్ కి డ్యూటీ కి వచ్చి వెళ్తాడు. అదేవిధంగా తేది 2024 డిసెంబర్ 31 న కూడా డ్యూటీ కి వచ్చి డ్యూటీ అనంతరం తిరిగి రాత్రి ఇంటికి తన ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా ఓదెల గ్రామ శివారు లోని పద్మశాలి సంఘం గోదాం దగ్గరకు వచ్చేసరికి రోడ్డు పై తను నడుపుతున్న బైక్ అదుపు తప్పి కిందపడిపోగా, శరీరం పై బలమైన గాయములై స్పృహ తప్పి పోగ అది గమనించిన తన బంధువు రవికిరణ్ ని ,వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినాడ ని మృతుని భార్య తీగల మౌనిక దరఖాస్తు ఇవ్వగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతునికి భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నట్లు తెలిపారు.

## చెన్నారావుపేట మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను వేగవంతం చేయాలి-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**చెన్నారావుపేట:1 జనవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండ లంలో బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కో నాపురం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలను అధికారులతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అందేలా అధికారులు వారి సమా చారాన్ని యాప్లో నమోదు చేయాలని, సమా చారాన్ని యాప్ లో నమోదు చేసే క్రమంలో ఎలాంటి తప్పులు చేయకూడదని, సర్వే అధికారులకు సూచించారు. ఇప్పటివరకు79 శాతమే సర్వే పూర్తయిందని, పూర్తికాని గ్రామాల సర్వే వేగవంతం చేసి గురువారం నాటికి పూర్తిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, తాసిల్దార్ ఫణికుమార్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి




**చెన్నారావుపేట:1 జనవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల ప్రజలకు, నాయకులకు, అధికారులకు, యువతకు, కర్షకులకు, కార్మికులకు, రైతాంగానికి చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ఈ కొత్త సంవత్సరం రైతంగానికి పాడిపంటలు సిరి సంపదలు కలగజేయాలని, మండలంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలను, వారి లక్ష్యాలను చేరుకోవాలని, ముఖ్యంగా ప్రతి రైతు సిరి సంపదలు కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ 2005 సంవత్సరంకు స్వాగతిస్తూ చెన్నారావుపేట మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అనారోగ్యం తో ఆసుపత్రిలో ఉన్న తాళ్ళ రామయ్యను పరామర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**బెజ్జూర్ :జనవరి 01,**
:కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ ఆసుపత్రిలో బెజ్జూర్ మండలం మర్తిడి గ్రా మానికి చెందిన భాజపా సీనియర్ నాయ కులు, మాజీ వైస్ ఎంపిపి తాళ్ళ రామయ్య చికిత్స పొందుతున్నాడు.లిఈ విషయం తెలుసు కున్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆసుపత్రికి వెళ్లి బీజేపీ సీనియర్ నాయకుడు రామయ్యను పరామర్శించి చికిత్స అందిస్తున్న డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల కు పెంచిన నూతన ధరలను అమలు చేయాలి



**గార్ల: జనవరి 1,:**సివిల్ సప్లయిస్,జీసిసి హమాలీ కార్మికుల ఎగుమతులు, దిగుమతులకు సంబంధించిన నూతన రేట్ల ఒప్పందాన్ని వెంటనే అమలు చేస్తూ జీవో విడుదల చేయాలని అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి వీరాస్వామి డిమాండ్ చేశారు.జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ల జె ఎ సి పిలుపు మేరకు సివిల్ సప్లై హమాలీ శాఖ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక సివిల్ సప్లై గోడను వద్ద అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 సంవత్సరాలకు సంబంధిన నూతన రేట్లను పెంచాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘాల అధ్వర్యంలో అనేక సార్లు విన్నవించిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు.ఈ నేపద్యంలో నూతన రేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి పది నెలల తరువాత కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపి ఎగుమతి-దిగుమతి ధరలను 26 రూ,ల నుండి 29 రూపాయలకు పెంచేందుకు అంగీకారం తెలిపిందని చెప్పారు.జనవరి నుండే పెంచిన ధరలను పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఇస్తారి,సర్వయ్య,ముత్తయ్య, అంజీ,సునీల్,వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజేష్, ప్రశాంత్, శివ,వెంకన్న తదితరులు ఉన్నారు.

## నల్లబెల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**వరంగల్: జనవరి 1,** నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండలంలో సీనియర్ పాత్రికేయులు కాసర్ల నరసింహ రెడ్డి సూచనల మేరకు బుధవారం రోజున పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో "కలం ప్రెస్ క్లబ్" అధ్యక్షుడిగా కొమ్ము బాలరాజు ,గౌరవ అధ్యక్షులు గా అశోక్ రావు ను ప్రధాన కార్యదర్శి గా రొట్టె సురేష్,సలహా దారుడిగా మేడిపేల్లి సుధాకర్ , సహాయ కార్యదర్శి గా అడ్డ సతీష్,కోశాధికారిగా విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చారి ,రమేష్ తదితర పత్రిక విలేకరులు పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కొమ్ము బాలరాజు మాట్లాడుతూ అందరినీ కలుపుకొని నడుస్తున్నాని , సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా , సమాజంలో జరిగే అవినీతిని వెలికి తీయడంలో ముందంజలో ఉంటానుఅన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు పాత్రికేయ మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ఓదెల : జనవరి 1** పెద్దపెల్లి జిల్లాలోని ఓదెల మండలంలో అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఉద్యమకారులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం తెలంగాణ రాష్ట్రం ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని,రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో - సుఖసంతోషాలతో, పాడిపంటలతో జీవించాలని మల్లన్న స్వామి కోరుకున్నట్టు తెలిపారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణ రావు , మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ, నాయకత్వంలో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని,అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని కోరుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టి యు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, జిల్లా ఉపాధ్యక్షులు జంగం కొమురయ్య , జిల్లా కార్యదర్శి నేదురి మల్లేష్ , మండల కార్యదర్శి సుంచు సంపత్ , నాయకులు గుర్రం సదానందం , కందుల అభిలాష్ , కందుల రిషిద్ కుమార్ , మొగిలి సాయికుమార్ , మొగిలి రాజ్ కుమార్ , మొగిలి కుమార్ , మొగిలి లక్ష్మణ్ , ముత్యాల లక్ష్మణ్ , మొగిలి అనిల్ , తోట్ల సిద్దు , చెరుకు సదయ్య , సూత్రాల నాగనందం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

**శబరిమలై బయలుదేరిన స్వాములు**



**గార్ల :జనవరి 1, :**హరిహర సుతుడైన అయ్యప్ప మాలదారు స్వాముల ఇరుముడి కార్యక్రమం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం స్థానిక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో మాలధారణ స్వాముల 50 మంది స్వాముల ఇరుముడి కార్యక్రమం గురు స్వామి వెంపటి దుర్గారావు(మనీ) ఆధ్వర్యంలో కమలాపురం రాంబాబు స్వామి గురు స్వామి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా బంధుమిత్రులతో కోలాహలంగా పండగ వాతావరణం సంతరించుకుంది. అనంతరం ఆలయం నుండి మెయిన్ బజార్ నెహ్రూ సెంటర్ మీదుగా ఊరేగింపుగా శబరిమలై బయలుదేరారు. గ్రామం అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో మాల ధారణ గురుస్వాములు తోడేటి విజయ రాముడు, తనం కొండల్ రెడ్డి,వల్లపు దాసు వెంకటేశ్వర్లు,వీర బత్తిని రాము,భానోత్ రమేష్,తాళ్లూరి రవీందర్,నారాయణ స్వాములు గంగావత్ అరుణ్, మండ శ్రీనివాస్,ఉపేందర్, దశరథ్, పళ్ళ నరసయ్య, మాజీ సర్పంచులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,అజ్మీర బన్సీలాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అధికారులు అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలి

**కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం: జనవరి 01, :**ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటకుల కోసం బసచేసే తాత్కాలిక విడిది హట్స్ నివాస గృహాలు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు.బుధవారం నాడు గోదావరి కరకట్ట ఖాళీ ప్రదేశాలలో నిర్మాణం చేపడుతున్న పర్యాటకుల విడిది గృహాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. గృహాలలో పర్యాటకులు బస చేయడానికి కల్పించవలసిన పరుపులు మరియు వారికి విడిదిలో కల్పించవలసిన భోజన సౌకర్యాలు గురించి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్ ఫెస్టివల్ 9వ తారీఖు నాడు ప్రారంభిస్తున్నందున దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆరో తారీకు లోగా పూర్తి చేసి రెండు రోజులు లాంచనంగా ట్రైలింగ్ నిర్వహించాలని, తొమ్మిదో తారీఖు నాడు పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు ఎవరికి అప్పగించిన పనులు సమన్వయంతో వచ్చే భక్తులకు తెలిసే విధంగా కార్యక్రమాలు రూపొందించుకొని ప్రారంభించాలని అన్నారు. విడిది చేసే



గృహాలలో ట్రైబల్ వంటకాలు మాత్రమే సరఫరా చేయాలని, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడ చేయకుండా డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేయాలని అలాగే కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో ముఖ్యంగా ట్రైబల్ కు సంబంధించిన వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలని, ఆ స్టాల్స్ లో తేనె, కరక్కాయ పొడి, గిరిజనుల పాతకాలపు నగలు, వేదురు వస్తువులు, కుమ్మరి కమ్మరి వస్తువులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేసి పర్యాటకులకు అమ్మకాలు జరిపే వస్తువులు ప్రత్యేకంగా డిజైన్ గా ప్యాక్ చేసి సరసమైన ధరలకు అందించే విధంగా చూడాలని, పర్యాటకులు మరలా మరలా సందర్శించే విధంగా ఆకర్షణగా ఉండేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజన వంటకాలలో రెండు మూడు రోజులు శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అందరూ సమన్వయంతో అప్పగించిన పనులు పూర్తిచేసి భద్రాచలం కు మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ వెంకటేశ్వర్, ఏ సి ఎం ఓ రమణయ్య, మిషన్ భగీరథ రాజారావు, ఏపీఎంలు జగదీష్, కిషోర్, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాసరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు,

# ఎట్టకేలకు బోనులో చిక్కిన పులి వైద్య సేవ నిమిత్తం చంద్రాపూర్ కు తరలింపు



**కాగజ్ నగర్ :జనవరి 01, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో గత కొద్ది నెలలుగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో సంచరిస్తూ ప్రజలను భయభ్రా ంతులకు గురి చేస్తున్న పులి ఎట్టకేలకు చంద్రపూర్ అటవీ అధికారులు బోనులో బంధించారు. గత కొద్ది నెలలుగా ఈ అటవీ ప్రాంతాల్లోనే తిరుగుతున్న పెద్దపులి రహదారి వెంట రెగ్యులర్గా తిరుగుతుండడంతో వేటగాళ్ల దృష్టి పడే ప్రమాదము ఉండడంతో చాకచక్యంగా వ్యవహరించి దాదాపు వారం రోజులుగా శ్రమించి పులిని ఎట్టకేలకు బోను లో బంధించి చంద్రాపూర్ కు తరలించారు. అటవీ శాఖ అధికారులు. సిర్పూర్ టీ మండలంలోని మాకిడికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో అంతర్గాం అటవీ ప్రాంతంలో పులిని బోనులో బంధించారు. మత్తు మందు ఇచ్చి బంధించిన పులికి అవసర మైన వైద్యం అందించిన తర్వాత తడోబా పులుల సంరక్షణ కేంద్రంలో వదిలి పెట్టనున్నట్లు తెలుస్తోంది.

# కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృశ్యాజిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి 01 జనవరి 2025నుండి - 31 జనవరి 2025 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివా సరావు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలు వెల్లడించారు. 30 పోలీస్ యాక్ట్-1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆపైపోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమికూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదు..

# బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**బూర్గంపహాడ్ : జనవరి 01, :**భద్రాద్రి జిల్లా,బూర్గంపాడు మండలం బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర వేడుకలు అధ్యక్షులు చెన్నం హనుమంతరావు, సెక్రటరీ యడారి శివ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నూతన సంవత్సర వేడుకలో భాగంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, భద్రాచలం ఆర్టిఓ సంఘం వెంకట పుల్లయ్య, బి ఆర్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్ సాని కొమ్ము శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి మీడియా మిత్రులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నూతన సంవత్సరం అందరికీ వెలుగును పంచాలని, అందరూ ఆనందంగా జీవించాలని, సమాజం లో మీడియా మిత్రుల బాధ్యత ఎంతో ప్రశంసనీయం అని, సమాజ హితమే మనందరి బాధ్యత అని గుర్తు చేస్తూ మాట్లాడడం జరిగింది. ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సెక్రెటరీ మరియు సభ్యులు అందరూ కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం అందరికీ ఐటిసి డైరీలు మరియు స్వీట్ బాక్స్ లు,ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, రాజు వంశీ, రాజేష్ రెడ్డి, రవికుమార్, రాజశేఖర్ రెడ్డి, నవీన్, పొగాకు లక్ష్మణ్,సుధీర్, సాయి, కౌశిక్, జీవన్ కుమార్, నవీన్,రాము, రాజేష్,భరత్ కుమార్,లక్ష్మణ్, కుమార్,దుర్గా, కార్తీక్,రామకృష్ణ, సత్య నారాయణ, పాషా,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అంగరంగ వైభవంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**సుదూర తీరాల నుంచి తరలివస్తున్న కళాకారులు**





**భద్రాచలం: జనవరి 01,:** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కనువిం దుగా ఉన్నాయి. అందులో భాగంగా కుమారి గుమ్మలూరి సాయి నందిని, భద్రాచలం, ప్రదర్శన ప్రేక్షకులను బాగా ఆకట్టకుంది.భామాకలాపం లో "భామనే సత్యభామనే " అంటూ నందిని చేసిన కూచిపూడి నృత్యం చూపరులను కట్టిపడేసింది.అదేవిధంగా సహచర తోటి కళాకారిణి అక్షయ చంద్ర తో కలిసి నందిని చేసిన మరో నృత్యం దశావ తారాలులో వీరిద్దరి అభినయం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. వీరి గురువు అయిన టువంటి తామరపల్లి జయప్రద కూచిపూడి నృత్య బృందం చాలా చోట్ల ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అఖిల్ నటరాజం ఆంతార్ సాంస్కృతిక్ సంఘ్, మెంబెర్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ సీఐడి, పారిస్-ఫ్రాన్స్ వారు నిర్వహించిన వరల్డ్ డాన్సర్స్ ఆన్లైన్ ఇంటర్నేషనల్ కాంటెస్ట్ లో కుమారి గుమ్ములూరి సాయినందిని కి కూచిపూడి జూనియర్ విభాగంలో 2 వ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు.
ముందు ముందు మరింతమందిని కూచిపూడి నృత్యం అభినయించేలా శిక్షణ ఇస్తున్నట్లు గురువు జయప్రద తెలిపారు. కూచిపూడి నృత్యం ప్రదర్శన అనంతరం దేవస్థానం అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్న వారికి సర్టిఫికెట్, దేవస్థానం లడ్డూలు బహూకరించారు.

# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశలించిన ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా: ఆత్మకూర్ జనవరి 01. :**బుదవారం గీసుగొండ మండలంలోని మొగిలిచర్ల, గొర్రె కుంట, విశ్వనా ధపురం గ్రామాలలో జనవరి 5వ తేదీన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను మరియు సభ స్థలాన్ని ఎంఎల్ఏ పరిశీలించారు.

# స్విగ్గీలో రికార్డ్ స్థాయి కండోమ్ ఆర్డర్స్

**హైదరాబాద్:**ముఖ్యంగా రాత్రి సమయంలో స్విగ్గీ డెలవరీ యాప్ ద్వారా 3.5 లక్షల స్నాక్స్ ఆడర్స్‌ను చేసినట్లుగా పేర్కొన్నారు. మద్యం తాగుతూ చాలా మంది స్విగ్గీ ద్వారా స్నాక్స్‌ను ఆర్డర్ పెట్టుకున్నారు.ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ గత కొంత కాలంగా గ్రాసరీ డెలివరీ సర్వీస్‌ని అందిస్తున్న విషయం తెల్సిందే. పండుగలు, ప్రత్యేక రోజుల్లో స్విగ్గీ ఫుడ్ డెలివరీతో పాటు గ్రాసరీ బుకింగ్స్ సైతం భారీ ఎత్తున ఉంటున్నాయి. పలు గ్రాసరీ డెలివరీ యాప్స్ ఉన్నా అత్యధికంగా స్విగ్గీని ఆశ్రయిస్తారు. డిసెంబర్ 31 సాయంత్రం మొదలుకుని అర్థరాత్రి దాటిన తర్వాత పెద్ద ఎత్తున ఫుడ్ డెలివరీతో పాటు గ్రాసరీ ఆర్డర్‌లను స్విగ్గీ అందుకున్నట్లుగా సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో స్విగ్గీ డెలవరీ యాప్ ద్వారా 3.5 లక్షల స్నాక్స్ ఆడర్స్‌ను చేసినట్లుగా పేర్కొన్నారు. మద్యం తాగుతూ చాలా మంది స్విగ్గీ ద్వారా స్నాక్స్‌ను ఆర్డర్ పెట్టుకున్నారు.రాత్రి పార్టీకి కావాల్సిన పలు రకాల వస్తువులను అర్థరాత్రి వరకు స్విగ్గీ ద్వారా ఆర్డర్ పెట్టుకుని తెప్పించుకున్న వారు ఉన్నారు. ఇక డిసెంబర్ 31న సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు దాదాపుగా 4800 కండోమ్ ప్యాకెట్స్‌ను డెలివరీ కోసం ఆర్డర్ పెట్టారు. రాత్రి సమయంకు ఈ సంఖ్య భారీగా పెరిగినట్లుగా సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా పార్టీలు చేసుకున్న వారు పెద్ద మొత్తంలో ఫుడ్‌ను ఆర్డర్ పెట్టడంతో పాటు మందు పార్టీలో ఉన్న వారు స్నాక్స్‌ను ఆర్డర్ పెట్టుకోవడం జరిగింది. అదే సమయంలో రికార్డ్ స్థాయిలో కండోమ్స్ సైతం ఆన్ లైన్ ద్వారా ఆర్డర్ పెట్టుకుని తెప్పించుకోవడం చర్చనీయాంశంగా మారింది.తెలుగు రాష్ట్రాల్లో ప్రతి రోజు కంటే ఎక్కువ సమయం మద్యం అమ్మకాలు సాగాయి. హైదరాబాద్‌లో మద్యం డోర్ డెలివరీ చేసే పద్దతి ఉంటే మరింతగా అమ్మకాలు ఉండే అవకాశాలు ఉన్నాయి అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల మద్యంను తెలంగాణలో తాగుబోతులు తాగేశారు. గత మూడు రోజుల లెక్క తీస్తే అత్యధికంగా 1500 కోట్ల రూపాయల అమ్మకాలు జరిగాయని అంటున్నారు. ఇది కచ్చితంగా ఆల్ టైమ్ రికార్డ్‌గా నమోదు చేసుకోవచ్చు. అయితే ఈ రికార్డ్ ప్రతి సంవత్సరం సంవత్సరం మారుతూనే ఉంది. ప్రత్యేక రోజుల్లో ఈ అమ్మకాలు విపరీతంగా పెరుగుతూనే ఉన్నాయి.హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ప్రతి వస్తువును ఇంటికి తీసుకు వచ్చి డెలివరీ ఇచ్చే విధానం ఉండటంతో ప్రతి ఒక్కటి ఇంట్లేనే కూర్చుని డెలివరీ కోసం ఆర్డర్స్ పెట్టుకుంటున్న వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. ప్రతి ఏడాది ఈ డోర్ డెలివరీ యాప్స్‌ను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య అమాంతం పెరుగుతూ ఉంది. అందుకే పలు కంపెనీలు డెలివరీ కోసం పుట్టుకు వస్తున్నాయి. వచ్చే ఏడాది వరకు ఈ డోర్ డెలివరీ యాప్స్ మరింతగా పెరగడం మాత్రమే కాకుండా మరిన్ని సర్వీసులు వారు అందిస్తారేమో చూడాలి.

# కిక్కూ...మొక్కూ..లక్కూ...! రూపు తెలియదు కాబట్టి బాగుంటుంది

**హైదరాబాద్:**ఇదే గుడ్డి నమ్మకం. దాంతోనే కొత్త ఏడాది అంటూ లెక్కలేని మోజుతో మిక్కిలిగా ప్రేమిస్తూ పోతాడు. మనిషి చాలా విచిత్రమైనవాడు . అన్నీ తన చేతిలో ఉంచుకుని ప్రకృతి నుంచి ఏదేదో ఎంతెంతో ఆశిస్తాడు. కాలం వైపు దాని బాహ్య రూపంగా తాను ఏర్పాటు చేసుకున్న క్యాలెండర్ వైపు ఆశగా చూస్తాడు. అంకెల గారడితో జీవితం గాడితో పడుతుందని భ్రమిస్తాడు. కాలం నిరంతర ప్రవాహం లాంటిది. దానికి కొత్త పాత అన్నది లేదు. దానికి విభజన కూడా లేదు. కాలం అఖండం. దాని ముందు మనిషి గడ్డి పోచ కూడా కాడు. అందుకని తనకు అనుకూలంగా కాలాన్ని ముక్కలు చేసి ఆశల రెక్కలు తొడిగి మరీ ఏటేటా మొక్కులు చెల్లిస్తూ ఉంటాడు. నిన్న పాతది రోతది అవుతుంది. 2025లో విమానం ఎక్కి 2024లో దిగాడు.. ఎలా సాధ్యం అంటే! రేపు రూపు తెలియదు కాబట్టి బాగుంటుంది. ఇదే గుడ్డి నమ్మకం. దాంతోనే కొత్త ఏడాది అంటూ లెక్కలేని మోజుతో మిక్కిలిగా ప్రేమిస్తూ పోతాడు. కొత్త ఏడాదిలో నిండుగా పన్నెండు నెలలు ఉంటాయి కాబట్టి ఏదో ఒక రోజు తన జాతకం తిరగబడక మానకపోతుందా అన్న అమాయకమైన ఆరాటంతో ఆర్భాటం చేస్తూ పోతాడు. కొత్త ఏడాదికి సుస్వాగతం అంటూ బార్లలో కనబడిన దార్లలో మద్యం ఏరులలో తడుస్తూ పోతాడు. ఆ కిక్కులో టిక్కు టిక్కుమనే గడియారం లెక్కలు కూడా తెలియనంతగా మత్తుగా గమ్మత్తుగా సొమ్మసిల్లుతూ వచ్చే కాలమంతా తనదే అని మురిసిపోతాడు. – ఈ స్పీడు సరిపోదు గేరు మార్చాల్సిందే.. : సీఎం చంద్రబాబు రాత్రల్లా కొలమానాలు లేని తీరుతో బార్లా తాగేసి ఒళ్ళంత తుళ్ళింతగా చేసుకుని పరవశమైపోతాడు. తన వశం తాను కాకుండా పోతాడు. రాత్రంతా ఇదే డ్యూటీ చేసినా తెల్లారేసరికి మాత్రం ఎక్కడ లేని భక్తీ



వేదాంతం వచ్చి పడుతుంది. రాత్రి రక్తిలో చేసిన రాద్ధాంతం అంతా పక్కన పెట్టేసి తూచ్ అనుకుంటూ గుళ్ళూ గోపురాలు వెతుక్కుంటూ అక్కడ కనబడిన దేవుళ్ళందరికీ కడు భక్తిగా మొక్కులు మొక్కుతాడు. లక్కు ఎక్కడైనా చిక్కకపోతుందా అని దైవారాధనలోనే పగలల్లా పరితపించేస్తాడు. ఇలా రాత్రి రక్తి, పొద్దున భక్తితో న్యూ ఇయర్ కి భలే తమాషాగా వెల్ కమ్ చెబుతాడు. తన ఒంట్లో సత్తువను పర్సులో సొమ్ముని కూడా ఒకే ఒక్క రోజు కోసం ఖర్చు రాసేసి మరీ అక్కడికి తానేదో ఘనకార్యం చేసినట్లుగా కొత్త ఏడాది మొదటి రోజున రాజులా వెలిగిపోతాడు.పురందేశ్వరికి కేంద్ర మంత్రి పదవి? ఏపీ బీజేపీకి కొత్త చీఫ్ ఆ కిక్కూ ఈ మొక్కూ అన్నీ లెక్క తేలాక రెండవ రోజు కాలెండర్ తో గిర్రున తిరిగాక కానీ అసలు చిక్కు ఏంటో అర్థం కాదు. కొత్త ఏడాది వచ్చినా పాత బతుకు పాత జీవితం అన్నీ రోతగా కనిపిస్తూంటే విరక్తిగా మారి చేయాల్సిన తన డ్యూటీలోకి భారంగా అడుగులు వేస్తాడు. మళ్లీ మూడు వందల అరవై నాలుగు రోజులను లెక్క బెట్టుకుంటూ కొత్త ఏడాది కోసం వేచి చూస్తూ బతుకు దిగులుగా వెళ్ళదీస్తాడు. ఇలా దివారాత్రాలు ఎన్ని కష్టపడినా ఎన్ని కొత్త ఏడాదులు వచ్చినా తనకు అందని కాలం ఏ మహిమా చేయదని తాను రెక్కలు తొడిగిన కాలెండర్ గోడ మీద నుంచి చోద్యం చూస్తూ అలాగే వెర్రి నవ్వు నవ్వుతుందని అర్థం అయ్యేసరికి జీవితం ఎక్కడికో పోతుంది. అయినా కొత్త మోజూ పోదూ ఈ ఆశల ఆరాటాలు పోరాటాలు ఎప్పటికీ ఆగేవి కావు. ఎందుకంటే కాల ప్రవాహంలో కొట్టుకుపోవడం తెలిసిన సగటు జీవి కథ ఇంతే. కాలాన్ని నిలువరించి తాను అనుకున్న లక్ష్యాన్ని వరించిన వారికి ఏ క్యాలెండర్ తోనూ పని లేదు, ఏ కొత్త అనుభూతులతోనూ అసలు అవసరం లేనే లేదు. ఇదే వెనకటి కాలం వచ్చే పరమ సత్యం.

# పెళ్లికి నిరాకరించిన విద్యార్థి.. హత్యకు యత్నించిన మహిళ



**లక్నో:** కాలేజీలో చదువుతున్న విద్యార్థికి సోషల్ మీడియాలో ఒక మహిళ పరిచయమైంది. అతడ్ని కలిసిన ఆమె పెళ్లి చేసుకోవాలని పట్టుబట్టింది. ఆ విద్యార్థి నిరాకరించడంతో అతడి హత్యకు ప్లాన్ చేసింది. మత్తు మందు కలిపిన డ్రింక్ ఇచ్చి తెలిసిన వారితో చంపేందుకు ప్రయత్నించింది. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. 21 ఏళ్ల ధీరజ్, బీకామ్ చదువుతున్నాడు. ఆరు నెలల కిందట సోషల్ మీడియా ద్వారా ప్రియ అనే మహిళతో అతడికి పరిచయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నోయిడాకు వచ్చిన ఆమె తనను పెళ్లి చేసుకోవాలని ధీరజ్‌ను అడిగింది. ఇంకా చదువు పూర్తికాని అతడు పెళ్లికి నిరాకరించాడు.కాగా, కలత చెందిన ప్రియ, ధీరజ్‌ను హత్య చేయాలని ప్లాన్ చేసింది.

# గణేష్ గడ్డ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్ చెరు :** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాశించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**పటాన్ చెరు :** క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ ఎలెవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 31స్ట్ నైట్



క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎంఎల్ఏ జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్ చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు పటాన్ చెరు, అమీన్పూర్, జిన్నారం లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు అనంతరం విజేతలుగా నిలిచిన నిరంజన్ 11, నిలిచిన కేబీఎన్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజలకు సమర్ధవంతమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది ముందుకు సాగాలి విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.**

**వేములవాడ** చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ.




ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.

ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు..

# వేములవాడ రాజన్న సేవలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహాజన్

**వార్తలు** **ప్రతినిధి**





**వేములవాడ** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, శ్రీ స్వామివారికి ప్రీతికరమైన కోడి మొక్కుని చెల్లించుకున్నారు, అనంతరం స్వామివారి అద్దాల మండపంలో జిల్లా ఎస్పీకి అర్చకులు వేద మంత్రాల తో ఆశీర్వచనాన్ని అందజేశారు,

# కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కు 6లక్షల ఎల్వోసి మంజూరు పత్రం అందించిన ప్రభుత్వ విప్



**వేములవాడ**

వేములవాడ పట్టణం బాగవంతరావు నగర్ చెందిన పండుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.. సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెళ్లి బాధితులకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు..

# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు ముగ్గులతో నిరసన

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలి



**వేములవాడ :** సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన దీక్ష బుధవారం 23 వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా బుధవారం కలెక్టరేట్ రోడ్డు వద్ద మహిళా ఉద్యోగులు ముగ్గులు వేసి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూనూతన సంవత్సర వేడుకలుకుటుంబం, మా పాఠశాల విద్యార్థులతో చేసుకోవాల్సిన మేము ప్రభుత్వం స్పందించకపోవడంతో రోడ్డు పైకి వచ్చి నిరసన తెలియజేయాల్సిరావడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ అన్న వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వా లక్ష్యం

### ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు
### రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం గావించగా, ఈ.ఓ వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ పార్వతీ-పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో రైతులు విరాజిల్లాలని రాజన్నను దర్శించుకుని వేడుకోవడం జరిగిందని అన్నారు.కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని, పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన వసతులు కలిగేలా చూడాలని స్వామివారితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# దృఢమైన దేహంలో చురుకైన మెదడు తిష్టవేస్తుంది !

**(03 జనవరి "అంతర్జాతీయ శారీరక మానసిక ఆరోగ్య దినం" సందర్భంగా)**

శరీరం, మనస్సు, ఆత్మల సమతుల్యత మీదనే వ్యక్తుల సంపూర్ణ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని మనకు తెలుసు. మన శారీరక, మానసిక ఆరోగ్య సంరక్షణకు దోహదపడే దిన చర్యల్లో నడక, పరుగు, యోగా, సైక్లింగ్, ధ్యానం, ఆత్మావలోకనం, సృజనశీల కార్యక్రమాలు, వ్యాయామాలు లాంటి అంశాలు వస్తాయి. విద్యాలయాల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం నిత్యం గుర్తుచేసే నినాదం "ఆరోగ్యకర శరీరంలో ఆరోగ్యకర మనస్సు(సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" మనకు గుర్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరణ ప్రకారం "ఒక వ్యక్తి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, భావోద్వేగ, సామాజిక సమ్మిళిత ఆరోగ్యమే అసలైన సంపూర్ణ ఆరోగ్యమని" నిర్వచించింది. రోగం లేదా జ్వరం లేకపోవడం మాత్రమే సంపూర్ణ ఆరోగ్యానికి సంకేతం కాదని, మానసిక ఆరోగ్యం కూడా అత్యవసరమని తెలుస్తున్నది. మన శారీరక, మానసిక ఆరోగ్య ప్రాధాన్యాన్ని అవగాహన పరచడానికి ప్రతి ఏట 03 జనవరిన "అంతర్జాతీయ మనస్సు-శరీర ఆరోగ్య దినం (ఇంటర్నేషనల్ మైండ్-బాడీ వెల్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

పరిపూర్ణ ఆరోగ్య సిద్ధికి మనస్సు, శరీరం, ఆత్మల ఏకీకరణ:

మన శారీరం, మనస్సు, ఆత్మల సంతులిత సామరస్య ఆరోగ్యంపై మన భావోద్వేగాలు, పనులు, ఆధ్యాత్మిక ఆలోచనలు, అనుభవాలు, ధ్యేయాలు, నమ్మకాలు, అలవాట్లు, దిన చర్యలు ప్రభావాన్ని చూపుతాయి. 2025 నూతన సంవత్సరం అడుగిడుతున్న శుభ గడియల్లో ప్రతి ఒక్కరు తమ జీవనశైలిలో సానుకూల చిన్న చిన్న మార్పులు చేసుకుంటూ మనదైన శారీరక మానసిక సంపూర్ణ ఆరోగ్య సాధనకు కృషి చేయాలి. మన గురించి మనం ఆలోచించే సందర్భంగా నూతన సంవత్సర వేళల్ని వినియోగించుకోవాలి. ప్రతి చిన్న మార్పు రేపటి మన భారీ విజయానికి పునాదిగా పని చేస్తుందని గమనించాలి. 'మనలోనికి' మనం తొంగి చూడడం మరువరాదు. శారీరక ఆరోగ్యం, మానసిక స్పష్టత, భావోద్వేగ ప్రశాంతతల సమ్మేళనంగా సంపూర్ణ ఆరోగ్యం నిర్వచించబడింది.

**వేగవంతమైన డిజిటల్ యుగపు జీవనశైలి:**

నేటి వేగవంతమైన డిజిటల్ నెటిజెన్ల పరుగు పరుగుల జీవన విధానంలో శ్వాస తీసుకునే సమయం లేదు, విరామమనే పదానికే అర్థం లేకుండా పోతున్నది. ఇలాంటి అంతర్జాల వలయంలో చిక్కిన మనిషి కొంత సమయం తీసుకొని తన గురించి తాను కొన్ని క్షణాలు ఆలోచించాలి, అవసరమైన స్వల్ప మార్పులతో దిన చర్యను పరిపూర్ణ ఆరోగ్య దిశగా మార్చుకోవాలి. మనస్సు-శరీర శ్రేయస్సుకు సరైన నిద్ర, కొన్ని నిమిషాల ధ్యానం/యోగా, ఒత్తిడిని తగ్గించే విరామాలు, సంతోషకరమైన కుటుంబం లాంటి క్రియలను దినచర్యలో భాగం చేసుకొని ఆచరణలో పెట్టాలి. ఒక మంచి పుస్తకాన్ని చదవడం, సుస్వర సంగీతాన్ని వినడం, మనకు నచ్చిన కాఫీ లేదా టీ తాగడం, ప్రకృతి అందాలను ఆస్వాదించడం, పూల సుగంధాలను అనుభవించడం, గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం, పూజ చేసి పైవాడికి కృతజ్ఞతలు తెలుపడం, ప్రాణ మిత్రుడితో మాట్లాడడం లాంటివి కూడా మన మనసుకు ఉపశమనాన్ని ఇచ్చి, శారీరక మానసిక వికాసానికి ఉపకరిస్తాయి.

**మనసు-శరీర సమతుల ఆరోగ్య సిద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర :**

రేపటి పౌరులైన నేటి విద్యార్థినీవిద్యార్థులకు సరైన జీవనశైలి అలవర్చడంలో ఉపాధ్యాయుడు పాత్ర అమూల్యమని తెలుసుకోవాలి. విద్యార్థులు తమ గురించి తాము తెలుసు కోవడానికి తగు వేదికలను ఉపాధ్యాయుడు కల్పించాలి. విద్యార్థులు తమ అకడమిక్స్‌తో పాటు వ్యక్తిత్వ వికాసం, శారీరక మానసిక వికాసానికి దోహదపడే అంశాలను బోధించాలి. శారీరక ఆరోగ్యం, మానసిక సంతులిత సాధనకు విద్యాలయాలు వేదికలు కావాలి. మంచి అలవాట్లు, ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలకు పట్టం కట్టే విధంగా యువతకు మార్గనిర్దేశనం చేయాలి. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్న నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాల స్థాయిలోనే సన్మార్గాలను చూపి ఆచరించే విధంగా బోధనలు కొనసాగాలి. నూతన సంవత్సర గడపన నిలబడిన మనం ఈ ఏడాదిని ఒక సమోన్నత జీవనశైలిని ప్రసాదించిన సమయంగా సద్వినియోగం చేసుకోవాలి. నూతన సంవత్సర వేడుకలతో పాటు కొన్ని సానుకూల లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధనకు కృషి చేయాలి. మన ఆరోగ్యానికి విఘాతం కలిగించే విషతుల్య అలవాట్లకు స్వస్తి పలుకుతూ, ఆరోగ్య ప్రదాతలైన మంచి అలవాట్ల తలుపులు తెరవాలి. నేటి కన్న రేపు సంపూర్ణ ఆరోగ్య సాధన దిశగా ఒక ముందడుగు పడాలి. మన జీవితంలో మనం తీసుకున్న ప్రతి చిన్న మార్పు మన భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరే నిచ్చెన మెట్ల వలె ఉపకరించాలి. మన మనసు, దేహం, ఆత్మ త్రిమూర్తుల వలె మనకు పరిపూర్ణ ఆరోగ్యాలను ప్రసాదించాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా ఆన్‌లైన్ బిజినెస్

## భారీగా ఆర్డర్ చేసిన కండోమ్స్..లో దుస్తులు
## ఫుడ్‌కు యధావిధిగానే పెరగిన డిమాండ్

**న్యూఢిల్లీ,జనవరి1:** భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స ‌వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లుగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్,చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి. సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్. డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి. 1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకున్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

# ఎవరి మాట వినాలి.. టీమిండియాలో ఇప్పుడు ఇదే బిగ్ క్వశ్చన్..



టీమిండియా.. క్రికెట్‌లో సూపర్ పవర్. మన జట్టుతో మ్యాచ్ అంటే బడా టీమ్స్ కూడా షేక్ అవుతాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా లాంటి స్టార్లు ఎక్కడ చిరుతల్లా తమ మీద దూకుతారోనని భయపడతాయి. ఎంతటి బిగ్ మ్యాచైనా, ఎలాంటి ప్రెజర్ ఉన్నా ట్రోఫీలను తమ నుంచి లాగేసుకుంటారని వణుకుతారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. బయటి జట్లతో పోరాటం కంటే సొంత ప్రాబ్లమ్స్ ఫేస్ చేయడమే మెన్ ఇన్ బ్లూకు పెద్ద తలనొప్పిగా మారింది. అంతర్గత సమస్యలు జట్టును మరో పాకిస్థాన్‌లా మార్చేసేలా ఉన్నాయి. హెడ్ కోచ్ గౌతం గంభీర్ వివాదం మన డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం ఎలా ఉందనేది బయటపెట్టేసింది. దీంతో అసలు జట్టులో ఎవరి మాట నడుస్తోంది? వెనుక నుంచి చక్రం తిప్పుతోంది? అనే డిస్కషన్స్ మొదలయ్యాయి.మెల్‌బోర్న్ టెస్ట్ ముగిసిన తర్వాత టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఫైట్ జరిగిందన్న వార్త క్రికెట్ వర్గాల్లో హల్‌చల్‌గా మారింది. న్యాచురల్ గేమ్ పేరుతో అడ్డగోలు షాట్లు ఆడి వికెట్ సమర్పించుకుంటూ టీమ్ పరాజయానికి కారణం అవుతున్నారంటూ రిషబ్ పంత్ సహా పలువురు సీనియర్ల మీద గంభీర్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. జట్టు అవసరాలకు తగ్గట్లు ఆడాలని.. ఇక మీదట తన మాట వినేవాళ్లు టీమ్‌లో ఉండాలి లేదంటే బయటకు వెళ్లాలంటూ గౌతీ వార్నింగ్ ఇచ్చాడని సమాచారం. దీంతో గంభీర్ మాట వినాలా? లేదా కెప్టెన్ రోహిత్ శర్మ మాట వినాలా? అనేది ఇతర ప్లేయర్లకు డైలమాగా మారిందట.ఇలా అయిపోయిందేంటి?బీసీసీఐలో గంభీర్ అంటే పడని పడని కొందరు పెద్దలు చక్రం తిప్పుతున్నారని.. వాళ్లు చేస్తున్న పాలిటిక్స్ వల్ల జట్టులో చీలికలు వచ్చాయనే పుకార్లు వస్తున్నాయి. దీంతో భారత డ్రెస్సింగ్ రూమ్ వివాదం ఎక్కడి వరకు వెళ్తుందో చెప్పడం కష్టంగానే ఉంది. ఇది చూసిన నెటిజన్స్.. నిన్నటి వరకు పవర్‌ఫుల్ టీమ్‌గా అందర్నీ ఓ ఆటా డించిన భారత్.. ఇప్పుడు ఇలా అయిపోయిందేంటి అంటూ ఆవేదన చెందుతున్నారు. చీఫ్ సెలెక్టర్ అగార్కర్, హెడ్ కోచ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ కూర్చొని జట్టును సెట్ చేయాలని.. తిరిగి అందరూ ఒక్కతాటి మీదకు వస్తే మనకు చెబుతున్నారు.

# ఈ నెల 3 నుంచి సిడ్నీ వేదికగా చివరి టెస్ట్.. టీమిండియాకు సవాల్‌గా కాంబినేషన్..!

ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోపీలో 1-2 తేడాతో టీమిండియా భారత వెనుకపడింది. జనవరి 3 నుంచి సిడ్నీలో జరుగనున్నది. చివరి టెస్ట్‌లో కాంబినేషన్ టీమిండియాకు సవాల్‌గా మారనున్నది. ఓపెనర్ శుభ్‌మన్ గిల్ నాలుగో టెస్ట్‌కు దూరమైన విషయం తెలిసిందే. ఐదో టెస్టుకు ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్స్‌తో బరిలోకి దిగాలని జట్టు మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.ఆరుగురు స్పెషలిస్ట్ బ్యాటర్స్‌తోనే..నాలుగో టెస్టులో ఓటమి తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ విమర్శలు ఎదుర్కొన్నాడు. ప్లేయింగ్-11 నుంచి గిల్‌ను తప్పించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. బోర్డర్ -గవాస్కర్ ట్రోఫీని టీమిండియా నిలబెట్టుకోవడంతో పాటు ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే.. రోహిత్ జట్టుకు బెస్ట్ ఆప్షన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. భారత కెప్టెన్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ తన ఆరుగురు అత్యుత్తమ బ్యాట్స్‌మెన్స్‌ను రంగంలోకి దించాల్సిందేనని చెబుతున్నారు. ఇదే జరిగితే మెల్‌బోర్న్ టెస్టుకు దూరమైన శుభ్‌మన్ గిల్‌కు సిడ్నీ టెస్ట్ ప్లేయింగ్ 11 చోటు దక్కేందుకు మార్గం సుగమం కానున్నది.

2024 టెస్టుల్లో రాణించిన గిల్..గతేడాది 2024లో టెస్టు



క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ రాణించాడు. టెస్టుల్లో 866 పరుగులు చేశాడు. గతేడాది అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో యశస్వి జైస్వాల్ తొలిస్థానంలో ఉండగా.. శుభ్‌మన్ గిల్ రెండో స్థానంలో ఉన్నాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో గిల్‌ను పక్కనపెట్టడానికి గల కారణాలను జట్టు మేనేజ్‌మెంట్ అతనికి తెలిపిందని కెప్టెన్ రోహిత్ తెలిపాడు. ఐదు ఇన్నింగ్స్‌లో కేవలం 31 పరుగులు చేసిన రోహిత.. మొత్తం చివరి 14 ఇన్నింగ్స్‌లో కలిపి 155 పరుగులు మాత్రమే చేశాడు. అయితే, చివరి టెస్ట్ నుంచి రోహిత్ వైదొలిగి గిల్‌కు ఆడే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఈ పరిస్థితుల్లో కేఎల్ రాహుల్‌తో కలిసి మళ్లీ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే ఛాన్స్ ఉంది.మెల్‌బోర్న్ టెస్టులో ఆకట్టుకున్న సుందర్‌మెల్‌బోర్న్ టెస్టులో ఆల్‌రౌండ్‌గా వాషింగ్టన్ సుందర్‌కు చోటు కల్పించడంతో గిల్ దూరమయ్యాడు. వాషింగ్టన్ సుందర్ మెల్‌బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 50 పరుగులు చేసి సత్తా చాటాడు. నితీశ్‌రెడ్డితో కలిసి సెంచరీ భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. అలాగే, తొలి ఇన్నింగ్స్‌లో ఓ వికెట్ తీశాడు. అతనికి ఎక్కువగా బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి ఇన్నింగ్స్‌లో 15 ఓవర్లు, రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మ్యాచ్ జరుగుతున్న కొద్దీ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. దాంతో వాషింగ్టన్ సుందర్ లేదంటే తనుష్ కోటియన్‌ను తుదిజట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. అలాగే, మరో స్పిన్నర్ జాడేజా ఆడడం దాదాపు ఖాయమే. సిడ్నీలో ముగ్గురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లు వద్దనుకుంటే గిల్‌కు ఛాన్స్ ఇచ్చే సూచనలున్నాయి. మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్‌లలో ఎవరో ఒకరిని పక్కన పెట్టేందుకు ఆస్కారం ఉంది. సుందర్‌కు తుదిజట్టులో చోటు దక్కితే.. సిడ్నీలో జడేజాతో కలిసి మరిన్ని ఎక్కువ ఓవర్లు బౌలింగ్ ఉంది.

# ఆస్ట్రేలియా టూర్‌కు పుజారా కావాలన్న గంభీర్..! తిరస్కరించిన సెలెక్టర్లు..?



ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 2-1 తేడాతో వెనుకంజలో నిలిచింది. వరుస ఓటముల నేపథ్యంలో టీమిండియాపై మాజీలతో పాటు అభిమానులు నిప్పులు చెరుగుతున్నారు. స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో 0-3 తేడాతో రోహిత్ సేన వైట్‌వాష్‌కు గురైంది. బోర్డర్-గవాస్కర్ ట్రోపీలో పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టుల్లో భారీ విజయం సాధించిన టీమిండియా.. అడిలైడ్, మెల్‌బోర్న్‌లో ఓటమిపాలు కాగా.. గబ్బా టెస్ట్‌ని డ్రాగా ముగిచింది. అయితే, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ సిరీస్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారాను జట్టులోకి తీసుకోవాలని హెడ్ కోచ్ గంభీర్ భావించాడని సమాచారం. హెడ్‌కోచ్ ప్రతిపాదనను సెలెక్టర్లు తిరస్కరించినట్లు ఓ నివేదిక తెలిపింది.ఆటగాళ్లపై ఆగ్రహం..జాతీయ మీడియా కథనంప్రకారం.. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో ఓటమి తర్వాత భారత డ్రెస్సింగ్ రూమ్‌లో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. ఆటగాళ్ల ప్రదర్శనపై హెడ్ కోచ్ గంభీర్ తీవ్రంగా ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. పూజారా టీమిండియా తరపున వందకంటే ఎక్కువ టెస్టులు ఆడాడు. అయితే, 2023 ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ తర్వాత భారత జట్టుకు దూరమయ్యాడు. ఫైనల్‌లో ఆస్ట్రేలియతో జరిగిన మ్యాచ్‌లో పుజారా రెండు ఇన్నింగ్స్‌లో కేవలం 14, 27 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, గంభీర్ ఆటగాళ్ల తీరును తప్పుపట్టినట్లు తెలిస్తుంది. జట్టు చర్చించిన ప్రణాళికలను అమలు చేయకుండా ఎవరి ఇష్టానుసారం వారు చేస్తున్నట్లుగా ఆటగాళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు మీడియా నివేదిక పేర్కొంది. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్ నుంచి బ్యాట్స్‌మెన్ పేవల ప్రదర్శన కొనసాగుతుందని.. ఈ అంశంపై చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే, ఆటగాళ్లు ఎవరు అనేది మాత్రం తెలియరాలేదు. ఆస్ట్రేలియాతో పుజారా రికార్డు..ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో భారత టాప్ ఆర్డర్ వరుసగా విఫలమైంది. ఈ క్రమంలో పుజారాలాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు అవసరమని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆస్ట్రేలియాలో 11 మ్యాచ్‌లు ఆడిన పుజారా 47.28 సగటుతో 993 పరుగులు చేశాడు. పెర్త్ టెస్టులో విజయం సాధించిన తర్వాత సైతం.

# ఐసీసీ ర్యాంకింగ్స్.. బుమ్రా ఊహకందని ఫీట్.. ఇదెలా సాధ్యం..

భారత పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఏది పట్టుకున్నా బంగారం అయిపోతుంది. చేతికి బంతి ఇస్తే వికెట్ల వర్షం కురిపిస్తున్న ఈ ఫాస్ట్ బౌలర్.. సారథ్య పగ్గాలు ఇస్తే జట్టుకు భారీ విజయాలు అందిస్తున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వికెట్ల మీద వికెట్లు తీస్తూ ఆస్ట్రేలియా బ్యాటర్లకు ఓ రేంజ్‌లో పోయిస్తున్నాడు. ఖవాజా నుంచి స్మిత్ వరకు.. లబుషేన్ నుంచి మార్ష్ వరకు ఒక్కో బ్యాటర్‌ను టార్గెట్ చేసి మరీ ఔట్ చేస్తున్నాడు. ఈ సిరీస్‌లో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా ఉన్న బుమ్రా.. ఆరంభంలో పెర్త్ టెస్ట్‌లో కెప్టెన్సీ చేసి జట్టుకు భారీ విజయాన్ని అందించాడు. అలాంటోడు ఇప్పుడు మరో అరుదైన ఫీట్ నమోదు చేశాడు. అసలు బుమ్రా నెలకొల్పిన ఆ క్రేజీ రికార్డు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..ఫార్మాట్‌తో సంబంధం లేకుండా వికెట్ల వర్షం కురిపిస్తూ ప్రస్తుత క్రికెట్‌లో బౌలింగ్ రారాజుగా కొనసాగుతున్నాడు బుమ్రా. ఐసీసీ ప్రకటించే ర్యాంకింగ్స్‌లోనూ అతడిదే హవా. జనవరి 1,



2025 నాడు అనౌన్స్ చేసిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పేసుగుర్రం తన ఛరిష్మా చూపించాడు. 907 రేటింగ్ పాయింట్స్‌తో ఫస్ట్ ప్లేస్‌లో కంటిన్యూ అవుతున్నాడు. అయితే టాప్ ప్లేస్‌లో నిలవడం కంటే కూడా రేటింగ్ పాయింట్ల ప్రాతిపదికన బుమ్రా సరికొత్త రికార్డు క్రియేట్ చేశాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు పొందిన భారత బౌలర్‌గా అతడు చరిత్ర సృష్టించాడు.అశ్విన్‌ను దాటేసి..కొన్ని రోజుల కింద ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకటించిన సమయంలో 904 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో నిలిచాడు బుమ్రా. ఈ క్రమంలో టెస్టు ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు చేశాడు.

## కొత్త ఏడాది తొలి రోజే మ్యాక్స్‌వెల్ సంచలనం.. ఇది క్యాచ్ ఆఫ్ ది ఇయర్



బౌండరీ లైన్ దగ్గర క్యాచులు పట్టడం అంత ఈజీ కాదు. ఫోర్ లైన్ ఎక్కడ ఉందో మైండ్‌లో ఉంచుకోవాలి. గ్రౌండ్ మెజర్‌మెంట్స్ పక్కా ఐడియా ఉండాలి. అంత ప్రెజర్‌లోనూ బాడీ బ్యాలెన్స్ చేసుకుంటూ బంతిని అందుకోవడంతో పాటు ఫోర్ లైన్ దాటకుండా ఉండాలి. ఇవన్నీ చాలా కష్టం కాబట్టే బౌండరీ లైన్ క్యాచుల్ని బెస్ట్ క్యాచెస్‌గా ఎక్స్‌పర్ట్స్ అభివర్ణిస్తుంటారు. గతేడాది టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను భారత ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ పట్టిన తీరే దీనికి మచ్చుతునక. ఇప్పుడు దీన్ని మరిపించే క్యాచ్‌తో ఆకట్టుకున్నాడు ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్. దాని గురించి మరింతగా చూద్దాం..వాటే క్యాచ్..బ్యాటింగ్, బౌలింగ్‌లోనే కాదు.. ఫీల్డింగ్‌లోనూ దుమ్మురేపుతుంటాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్. కళ్లుచెదిరే క్యాచులతో మ్యాచులను మలుపు తిప్పుతుంటాడు. తాజాగా మరో బ్యూటిఫుల్ క్యాచ్‌తో అందర్నీ మెస్మరైజ్ చేశాడు. బిగ్‌బాష్ లీగ్‌లో భాగంగా బ్రిస్బేన్ హీట్, మెల్‌బోర్న్ స్టార్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో బౌండరీ లైన్ దగ్గర అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు మ్యాక్సీ. బ్రిస్బేన్ బ్యాటర్ విల్ ప్రెస్ట్‌విడ్జ్ కొట్టిన బంతి సిక్స్‌కు వెళ్తుండగా.. పరిగెత్తుకుంటూ వచ్చిన మ్యాక్సీ పర్ఫెక్ట్ జంప్‌తో దాన్ని అందుకొని గ్రౌండ్ లోపలకు నెట్టాడు. క్షణం వ్యవధిలో బౌండరీ లైన్ లోపలకు వచ్చి దాన్ని అందుకున్నాడు. అతడు జంప్ చేసిన తీరు, టైమింగ్, బాడీ బ్యాలెన్స్, బంతి మీద గురి ఈ క్యాచ్‌ను చాలా స్పెషల్‌గా మార్చేశాయి. దీన్ని చూసిన నెటిజన్స్ ఏడాది తొలి రోజే క్యాచ్ ఆఫ్ ది ఇయర్‌ను మ్యాక్సీ అందుకున్నాడని కామెంట్స్ చేస్తున్నారు.


## మహిళా అభిమానిని కౌగిలించుకుని చిక్కుల్లోపడ్డ ఫుట్‌బాలర్..!



మ్యాచ్ ముగిసిన అనంతరం హెూటల్‌కు వెళ్తున్న ఫుట్‌బాలర్‌ను ఓ మహిళా అభిమాని కలిసింది. అదే అతని పాలిట శాపమైంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఇరాన్‌కు చెందిన హై ప్రోఫైల్ ఫుట్‌బాలర్ రమీన్ రెజియాన్ ఇరాన్‌లోని పురాతన ఫుట్‌బాల్ క్లబ్ అయిన టెహ్రాన్స్ ఎస్తెగ్లాల్ డిఫెండర్‌గా ఆడుతున్నాడు.ఇటీవల ఓ ఫుట్‌బాల్ మ్యాచ్ ముగిసిన అనంతరం జట్టుతో కలిసి బస్సు ఎక్కేందుకు స్టేడియం బయటికి వచ్చిన రమీన్ రెజియాన్‌ను ఓ మహిళా అభిమాని కలిసింది.

ఈ సందర్భంగా రెజియాన్ ఆమెను కౌగిలించుకున్నాడు. ఇరాన్‌లో బహిరంగ కౌగిలింతలు నిషేధం కావడంతో ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఇరాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశానికి చెందని సామాజికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇరాన్ సామాజిక నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు రమీన్ రెజియాన్‌కు అక్కడి ప్రభుత్వం సమన్‌లు జారీచేసింది. సంబంధిత దర్యాప్తు అధికారుల ముందు హాజరై కౌగిలింత ఘటనపై సమా ధానం ఇవ్వాలని ఆ సమన్‌లలో పేర్కొంది. గత ఏప్రిల్‌లో కూడా ఓ ఫుట్‌బాలర్ మహిళా అభిమానిని కౌగిలించుకున్నందుకు అతనికి భారీ జరిమానా విధించారు. ఒక మ్యాచ్‌పై నిషేధం విధించారు.

## గోవాలో భార్యతో కలిసి ఎంఎస్ ధోనీ డ్యాన్స్..



సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులంతా ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విదేశాల్లో కొందరు, స్వదేశంలోని పర్యాటక ప్రాంతాల్లో మరికొందరు, ఇళ్ల దగ్గరే ఇంకొందరు కొత్త సంవత్సర వేడుకలు చేసుకున్నారు. ఈ క్రమంలో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఈసారి న్యూ ఇయర్ సెలెబ్రేషన్స్ చేసుకున్నారు.ధోనీ తన కుటుంబసభ్యులు, దగ్గర బంధువులు, మిత్రులతో కలిసి గోవాలో కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు సంబంధించి పలు వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్‌లు కొడుతున్నాయి. అందులో ధోనీ తన భార్య సాక్షితో కలిసి డ్యాన్స్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ధోనీ గోవా బీచ్‌లో పార్టీ చేసుకుంటూ, భార్యతో కలిసి స్టెప్పులేయడాన్ని అభిమానులు ఎంజాయ్ చేస్తున్నారు. గోవాలో మోర్జిమ్ బీచ్‌లో జరిగిన వేడుకల్లో ధోనీ పాల్గొన్నారు.

## సరికొత్త చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా.. అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు..!

ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అద్భుత ప్రదర్శన చేసిన భారత్ మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నూతన సంవత్సరం రోజున భారీ ఫీట్‌ను సాధించాడు. తాజాగా టెస్టుల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఐసీసీ బుధవారం టెస్ట్ ర్యాకింగ్స్‌ను విడుదల చేసింది. బౌలర్ల జాబితాలో బుమ్రా అగ్రస్థానంలో నిలిచి.. సరికొత్త చరిత్ర సృష్టించాడు. బాక్సింగ్ డే టెస్టులో బుమ్రా తొమ్మిది వికెట్లు పడగొట్టిన విషయం తెలిసిందే.అశ్విన్ అధిగమించిన బుమ్రాఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్టు మ్యాచ్‌ల్లో బుమ్రా 30 వికెట్లు పడగొట్టాడు. దాంతో బుమ్రా రేటింగ్ పాయింట్లు 907కి పెరిగాయి. ఇది భారత క్రికెట్ జట్టు చరిత్రలో ఏ బౌలర్‌కు అయినా అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్ కావడం విశేషం. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌కు ముందు బుమ్రా 904 పాయింట్లు ఉన్నాయి. అత్యధికంగా రేటింగ్ పాయింట్ల పరంగా మాజీ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రికార్డును సమం చేశాడు. 2016లో అశ్వి అత్యధిక రేటింగ్ పాయింట్లు (904) సాధించాడు. తాజాగా బుమ్రా 907 పాయింట్లతో ఆ రికార్డును అధిగమించాడు.టెస్టుల్లో 200 వికెట్లు..ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో బుమ్రా 200 టెస్టు వికెట్ల క్లబ్‌లో చేరాడు. మ్యాచుల విషయానికి వస్తే.. టెస్టుల్లో భారత్ తరఫున అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో బుమ్రా రెండోస్థానంలో ఉండగా.. ఈ ఘనత సాధించిన తొలి ఫాస్ట్ బౌలర్ బుమ్రా. కేవలం 44 టెస్టుల్లో ఈ ఘనత అందుకోగా.. స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 37 టెస్టుల్లో 200 వికెట్ల క్లబ్‌లో చేరి.. మొదటి స్థానంలో ఉన్నాడు.



బంతులపరంగా టెస్టుల్లో అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో బుమ్రా నాలుగో స్థానంలో ఉన్నాడు. 8484 బంతులు వేసి 200 వికెట్లు తీశాడు. ఈ జాబితాలో పాక్ మాజీ ఆటగాడు వకార్ యూనిస్ అగ్రస్థానంలో ఉన్నాడు.లెజెండ్స్ జాబితాలో చోటు..అత్యధిక రేటింగ్ పాయింట్లు 17వ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ డెరెక్ అండర్‌వుడ్ రికార్డును సమం చేశాడు. ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ సిడ్నీ బర్న్స్ (932) రేటింగ్ పాయింట్లతో ఈ ఆల్-టైమ్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. జార్జ్ లోహ్మాన్ (931), ఇమ్రాన్ ఖాన్ (922), ముత్తయ్య మురళీధరన్ (920) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. తాజాగా ర్యాకింగ్స్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ సైతం ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. నాలుగో టెస్టులో ఆరు వికెట్లు తీసిన ఆసిస్ కెప్టెన్ బౌలర్ల ర్యాకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపరుచుకొని మూడో ప్లేస్‌కి చేరాడు. తొలి స్థానంలో బుమ్రా కొనసాగుతుండగా.. ఆ తర్వాతి స్థానంలో జోష్ హేజిల్‌వుడ్ ఉన్నాడు. కమిన్స్ 15 రేటింగ్ పాయింట్లు పెరిగాయి. టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానానికి చేరుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో బంతితో పాటు బ్యాట్‌తోనూ రాణించాడు.నాలుగో స్థానానికి యశస్వీ జైస్వాల్‌బాక్సింగ్ డే టెస్టులో భారత జట్టు యువ ఓపెనర్ యశస్వి ఆకట్టుకున్నాడు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విడుదల తేదీ ప్రకటించిన సుకుమార్ కుమార్తె అవార్డు విన్నింగ్ మూవీ.!

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్, శ్రీమతి తబితా సుకుమార్ దంపతుల కుమార్తె సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం గాంధీ తాత చెట్టు ఈ సినిమా ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు అందుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో పాటు గోపీ టాకీస్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మించాయి. నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, శేష సింధు రావులు నిర్మాతలు.




పద్మావతి మల్లాది దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి తబితా సుకుమార్ సమర్పకురాలిగా వ్యవహరించారు.పర్యావరణ పరిరక్షణ ముఖ్య ఉద్దేశంగా తెరకెక్కిన ఈ సందేశాత్మక చిత్రంలో నటనకు గాను దుబాయ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్, దాదా సాహెబ్ ఫాల్కే, ఇండియన్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ తొలి సినిమా బాలనటిగా సుకృతి వేణి బండ్రెడ్డి అవార్డు అందుకుంది. ఇవే కాకుండా.. 11వ నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ చిత్రంగా, న్యూఢిల్లి ఫిల్మ్ ఫెస్టివల్‌లో జ్యూరి బెస్ట్ ఫిలింగా, ఉత్త ప్రాంతీయ చిత్రంగా అవార్డులు అందుకోగా, జైపూర్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ల్ తో పాటు 8వ ఇండియన్ వరల్డ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ జ్యూరీ ఫిలింగా గాంధీ విశేషం.

# న్యూ ఇయర్ విషెస్ తెలిపిన టాలీవుడ్ సినీ ప్రముఖులు



కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ టాలీవుడ్ అగ్ర నటులు సోషల్ మీడియా వేదికగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.మెగాస్టార్ చిరంజీవి కొత్త ఏడాది సందర్భంగా.. 2024కి వీడ్కోలు చెబుతూ.. 2025కి స్వాగతం.. ఈ కొత్త సంవత్సరం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలని, కొత్త ఆశలు, ఆకాంక్షలు సాకారం చేసుకునే శక్తిని అందివ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారతీయ సినిమా వైభవం మరింత ప్రకాశవంతంగా విస్తరించాలి. కొత్త సంవత్సరమంతా ప్రేమతో కలిసిమెలిసి ఉంటూ అందరితో ఆనందాన్ని పంచుకోవాలని కోట్లాదిమంది అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గ్రెగొరియన్ క్యాలెండర్ ప్రకారం మొదలవుతోన్న నూతన సంవత్సరం సందర్భంగా ప్రతిఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నటుడు పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు.పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తెలుపుతూ.

# ఎట్టకేలకు పట్టాలెక్కుతున్న రాజమౌళిమహేశ్ ప్రాజెక్ట్.!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. 29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చాడు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమాచారం. అయితే



ఈ మూవీ షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఈ మూవీ జనవరి 2వ తేదీన ప్రారంభించనున్నట్లు టాలీవుడ్‌లో టాక్ నడుస్తుంది. పూజ కార్యక్రమాలను గురువారం నిర్వహించి త్వరలోనే సెట్స్ మీదకి తీసుకువెళ్లబోతున్నట్లు సమాచారం. యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా ఈ వార్తలపై మేకర్స్ క్లారిటీ ఇవ్వవలసి ఉంది.

# పవన్ ఫ్యాన్స్‌కు న్యూ ఇయర్ గిఫ్ట్.. 'హరిహర వీరమల్లు' నుంచి ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి'

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాను 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఇందులో భాగంగానే నూతన సంవత్సరం కానుకగా హరిహర వీరమల్లు నుండి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను వెల్లడించారు. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ పాడిన ఫస్ట్ సింగిల్ 'మాట వినాలి' అనే పాటను జనవరి 06న ఉదయం 9 గంటల 6




నిమిషాలకి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.రూల్స్ రంజన్ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, అందిస్తున్నాడు.

## 'గేమ్ చేంజర్' సెన్సార్ పూర్తి.. సర్టిఫికేట్ ఏం వచ్చిందో తెలుసా..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన భారీ చిత్రం 'గేమ్ చేంజర్'. సంక్రాంతి స్పెషల్‌గా విడుదలకు సిద్ధమైన ఈ చిత్రం ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సెన్సార్ వాళ్లు ఈ సినిమాకు ఏం సర్టిఫికేట్ జారీ చేశారంటే..గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి



10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్నట్లుగా మేకర్స్ తెలియజేశారు.ఎన్సార్ నుండి ఈ సినిమా 'యు/ఏ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. గ్లోబల్ రేంజ్ ఇమేజ్ ఉన్న రామ్ చరణ్‌తో లార్జర్ దేన్ లైఫ్ సినిమాలను రూపొందించే శంకర్ కలయికలో రాబోతున్న ఎలా ఉండబోతుందనే విషయం అందరిలోనూ ఎగ్జయిట్‌మెంట్‌ను పెంచుతోంది. మెగాభిమానులు, సినీ ప్రేక్షకులు సినిమాను ఎప్పుడెప్పుడు థియేటర్స్‌లో చూద్దామా అని ఎంతగానో వేచి చూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్, నాలుగు సాంగ్స్, వాటి మేకింగ్ వావ్ అనిపిస్తూ.. సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశమే అవధి అన్నట్లుగా పెంచేశాయి. సినిమా సెన్సార్ పూర్తి కావటం.. సినిమాకు వస్తోన్న పాజిటివ్ ఫీడ్ బ్యాక్‌తో 'గేమ్ చేంజర్' చిత్ర యూనిట్ మరింత ఉత్సాహంగా ఈ సినిమాను సంక్రాంతి బరిలోకి దింపుతోంది.గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో ప్రొడ్యూస్ చేస్తుండగా.. హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి సరిగమ ఆడియో పార్టనర్స్‌గా వ్యవహరిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. గేమ్ చేంజర్ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ కథను అందించగా.. ఎస్.యు.వెంకటేశన్, వివేక్ రైటర్స్‌గా వర్క్ చేశారు. స్.తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ, ఎస్.ఎస్.తమన్ సంగీతం అందిస్తుండగా సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా అన్బరివు, శాండీ వర్క్ చేస్తున్నారు.

# న్యూ ఇయర్ స్పెషల్.. బృందావన కాలనీ 2' ఫస్ట్ లుక్ రిలీజ్




దశాబ్దాల తెలుగు సినీ చరిత్రలో లెక్కలేనన్ని ప్రేమకథల కాన్సెప్ట్‌తో సినిమాలు వచ్చాయి. అయితే అందులో కొన్ని మాత్రమే ప్రేక్షకుల గుండెల్లో బరువును మిగిల్చాయి. వాటిల్లో ముఖ్యంగా చెప్పుకొనేది 7రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యుగానికి ఒక్కడు ఫేమ్ సెల్వ రాఘవన్ దర్శకత్వం వహించగా.. రవి కృష్ణ సోనియా అగర్వాల్ హీరోహీరోయిన్లుగా నటించారు. 2004లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కోలీవుడ్ కంటే తెలుగులో భారీ హిట్ కొట్టింది. అయితే ఈ ఆల్ టైం సినిమాకు సీక్వెల్ వస్తుందన్న సంగతి తెలిసిందే.బృందావన కాలనీ 2 అంటూ ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. సీక్వెల్‌కు కుడా సెల్వ రాఘవన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ న్యూ ఇయర్ కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. కొత్త తారగణంతో సీక్వెల్ తెరకెక్కుతున్కట్లు తెలుస్తుంది. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న రానుంది.

# క్యాన్సర్ నుంచి కోలుకున్న కన్నడ నటుడు శివరాజ్ కుమార్

కన్నడ చక్రవర్తి, సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ తన అభిమానులకు శుభవార్త తెలిపాడు. క్యాన్సర్ వ్యాధి నుంచి తాను పూర్తిగా కోలుకున్నట్లు వెల్లడించాడు. కొత్త సంవత్సరం కానుకగా ఈ విషయం మీతో పంచుకోవడం ఆనందంగా ఉందంటూ శివరాజ్ కుమార్ వెల్లడించారు.గత కొన్ని రోజులుగా శివరాజ్ కుమార్




క్యాన్సర్‌తో పోరాడుతున్న విషయం తెలిసిందే. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామీ క్యాన్సర్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. అయితే ఆపరేషన్ అనంతరం శివరాజ్ కుమార్ క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నట్లు అతడి భార్య గీత శివరాజ్ కుమార్ వెల్లడించింది.అందరికీ నమస్కారం. మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీ ప్రార్థనలు నిజమయ్యాయి. శివరాజ్ కుమార్ క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నాడు. ఇది నా జీవితంలో మరిచిపోలేని రోజు. త్వరలోనే కర్ణాటకకు తిరిగొస్తామని అమె పేర్కొంది. శివరాజ్ కుమార్ స్పందిస్తూ.. నా క్యాన్సర్ చికిత్స చివరి దశకు చేరుకుంది కుమార్ తెలిపారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861